



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 32 | ది. 2-5-2026 | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 32 | Date : 2-5-2026 | Saturday | Pages : 8 | Rs.1/- |


# కార్మికుల కోసం ఇక లేబర్ అడ్డాలు

● కృష్ణా జిల్లా పమిడిముక్కల ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

- కార్మికుడి కష్టంలాగే రాష్ట్రాభివృద్ధికి శ్రమిస్తున్నాం
- ఏపీకి పునర్ వైభవం తెచ్చేలా సుపరిపాలన
- డిసెంబరు నాటికి బందరు పోర్టు పూర్తయ్యేలా కృషి
- పోలవరంతో కృష్ణా డెల్టాకు నీటి ఎద్దడి లేకుండా చర్యలు
- విద్యావ్యవస్థలో సంస్కరణలతో పదో తరగతిలో మెరుగైన ఫలితాలు
- మే డేను పురస్కరించుకుని శ్రమశక్తి పురస్కారాలు అందించిన సీఎం



**పామర్రు, మే 1 (వార్తాప్రభ) :** కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్రంలో లేబర్ అడ్డాలను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. తొలివిడతలో వివిధ నగరాలు, పట్టణ ప్రాంతాల్లో 15 చోట్ల ఈ లేబర్ అడ్డాల నిర్మాణం చేపడతామని ఆయన స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా పమిడిముక్కల వద్ద ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభకు హాజరైన సీఎం అత్యుత్తమ సేవలు అందించిన కార్మికులకు, ఉత్తమ యాజమాన్యాలకు శ్రమశక్తి పురస్కారాలను అందజేశారు. అనంతరం ప్రజలను, కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. లేబర్ అడ్డాలను స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. పని లేని రోజు ఈ కేంద్రాల్లో నైపుణ్యం పెంచుకునేలా శిక్షణ ఇస్తామని వివరించారు. అత్యాధునిక పనిముట్లతో తొలిదశలో 15 నగరాల్లో లేబర్ అడ్డాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. అచ్యుతాపురం, గుంటూ రు, కర్నూలుతో పాటు శ్రీసిటీతో పాటు అమరావతిలోనూ కొత్తగా ఈఎస్ఐ ఆస్పత్రులు ఏర్పాటు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. కార్మికుడి కష్టం లాగే రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నామని సీఎం వివరించారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏపీకి పునర్వైభవాన్ని తీసుకు వస్తామని స్పష్టం చేశారు. కూటమి ప్రజా ప్రభుత్వానికి మద్దతు తెలిపిన పేదల రుణం తీర్చుకునేందుకు రాత్రీ పగలు శ్రమిస్తున్నామని అన్నారు. తెలుగు దేశం పార్టీ గుర్తులోనే నాగలి, కార్మికుడు, గుడిసె లాంటి చిహ్నాలు ఉన్నాయని.. పసుపు రంగు శుభసూచకమని ఆయన వివరించారు. కార్మికుల పిల్లలూ పరిశ్రమలు స్థాపించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్టు సీఎం తెలిపారు. కార్మిక సంక్షేమ పథకాలకు మళ్లీ జీవం పోశామని ముఖ్యమంత్రి తెలిపారు. నిర్మాణ రంగంలో ఉన్న కార్మికుడి వివాహ ఖర్చుకు రూ.25 వేలు ఇస్తున్నా మని.. కార్మికుడి కుమార్తెకు కూడా ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. వారికి సంతానం కలిగితే రూ.20 వేలు ఆర్థిక సాయం చేస్తున్నామని అన్నారు. సాధారణ మరణానికి రూ.60 వేలు...అంత్యక్రియ లకు రూ.20 వేలు అందిస్తామన్నారు. వివాదాల పరిష్కారానికి 4 కార్మిక కోర్టులు అందుబాటులో ఉన్నాయన్నారు.

**త్వరలో బందరు పోర్టు కార్యకలాపాలు..** ప్రజా ప్రభుత్వం పాలనలో ప్రజల సంతోషాన్ని చూసి కష్టాన్ని మర్చిపోతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. పెన్షన్ల పంపిణీని భారంగా చూడటం లేదని బాధ్యతగా భావిస్తున్నానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 62.47 లక్షల మందికి ప్రతీ నెలా అందిస్తున్నామని గడచిన 22 నెలల్లో రూ.63 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామన్నారు. ప్రతీ నెలా రూ.2,721 కోట్ల చొప్పున ఏడాదికి రూ.33 వేల కోట్లు మేర వ్యయం చేస్తున్నామని దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్దమొత్తంలో సంక్షేమం కోసం ఖర్చు చేయటం లేదన్నారు. గత పాలకుల నిర్వాకం కారణంగా పోలవరం డయాఫ్రామ్ వాల్ దెబ్బతిందని ప్రస్తుతం వెయ్యి కోట్లతో నిర్మాణం పూర్తి చేశామని అన్నారు. 2027 పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు. కృష్ణా పుష్కరాల నాటికి కృష్ణా జిల్లాకు నీటి ఎద్దడి లేకుండా చేస్తామని వివరించారు. 13 ఏళ్ల క్రితం నిర్మించిన పట్టి సీమ ఎత్తిపోతలతో కృష్ణా డెల్టాకు నీటి ఎద్దడి లేకుండా పంటలు వస్తున్నాయని తెలిపారు. బందరు పోర్టుకు 2014లో భూసేకరణ చేశామని..గత పాలకులు 2019లో టెండర్లు రద్దు చేసి గందరగోళం సృష్టించారని అన్నారు. ప్రస్తుతం బ్రేక్ వాటర్, డ్రెడ్జింగ్, ఆఫ్ షోర్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్ కు బందరు పోర్టు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి వివరించారు. హైదరాబాద్- మచిలీపట్నం హైవే ఎక్స్ ప్రెస్ రోడ్డుగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. భారత్ మాలా పరియోజన కింద కేంద్రం రూ.574 కోట్లతో రోడ్లను విస్తరిస్తోందని అన్నారు. మచిలీపట్నం బైపాస్ రోడ్డు 2 లేన్ల నుంచి 6 లేన్లుగా నిర్మించటంతో పాటు బీచ్ రోడ్డును కూడా విస్తరిస్తున్నామని అన్నారు. విశాఖకు గూగుల్ లాంటి అతిపెద్ద పెట్టుబడి వచ్చిందని త్వరలో రిలయన్స్ కూడా 17 బిలియన్ డాలర్లతో డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చిందన్నారు.

**గొడ్డలి పార్టీకి మానసిక సమస్యలు..** విపక్షంలో ఉన్నది వైసీపీ కాదని గొడ్డలి పార్టీ అని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. నేర ప్రవృత్తిలో ఉన్న వ్యక్తులు రాజకీయాలకు పనికిరారని అన్నారు.

## గుడ్లవల్లేరులో ఎల్వీ ప్రసాద్ ఐ కేర్ సెంటర్

- సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఐ కేర్ సెంటర్ ప్రారంభం
- ఐ కేర్ సెంటర్ ఏర్పాటుకు సహకరించిన సువెన్ లైఫ్ సైన్సెస్ చైర్మన్ వెంకట్ జాస్తికి ముఖ్యమంత్రి అభినందన



**కృష్ణాజిల్లా/గుడ్లవల్లేరు,మే 1 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా గుడ్లవల్లేరులో ఎల్వీ ప్రసాద్ ఐ కేర్ సెంటర్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఫౌండర్ చైర్మన్ జీఎన్ రావులతో కలిసి ఈ ఐ కేర్ సెంటర్ ను సీఎం ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న కంటి ఆస్పత్రులు స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరమని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఈ ఐ కేర్ సెంటర్ ఏర్పాటుకు సహకారం అందించిన సువెన్ లైఫ్ సైన్సెస్ సంస్థ చైర్మన్ జాస్తి వెంకట్ ను సీఎం అభినందించారు. సమాజానికి తిరిగి ఇవ్వాలన్న లక్ష్యంతో జాస్తి వెంకట్ ఈ ఐ కేర్ సెంటర్ కు ఆర్థిక సహకారాన్ని అందించారని, ఈ ప్రాంతంలో పేదలకు సైతం ఉత్తమ నేత్ర వైద్యం అందుతుందని సీఎం అన్నారు. ఈ ఐ కేర్ సెంటర్ కు ఏడాదికి 50 వేల మంది అవుట్ పేషెంట్లను పరీక్షించే అవకాశం ఉందని 5 వేల వరకూ శస్త్ర చికిత్సలు నిర్వహించే సామర్థ్యంతో ఏర్పాటు చేయటం సంతోషదాయకమని ముఖ్యమంత్రి అన్నారు. ఏపీ తెలంగాణా, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల్లో సేవలందిస్తున్న ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ లాభాపేక్ష లేకుండా సేవలందిస్తోందని సీఎం కొనియాడారు. ప్రజలకు సంక్షేమం- అభివృద్ధితో పాటు ఆరోగ్యానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.

## బబ్బూరి గ్రౌండ్స్‌లో దుబాయ్ వాటర్ ఫాల్స్ ఎగ్జిబిషన్ ప్రారంభం





**విజయవాడ పశ్చిమ,మే 1 (వార్తాప్రభ) :** వేసవి సెలవుల్లో ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేందుకు 'దుబాయ్ వాటర్ ఫాల్స్' ఎగ్జిబిషన్ సిద్ధమైందని ప్రముఖ పారిశ్రామికవేత్త బబ్బూరి భూపాల్ చౌదరి వెల్లడించారు. సుమారు 50 అడుగుల ఎత్తు, 200 అడుగుల పొడవుతో కొండల నుంచి కిందకు జాలువారేలా నిర్మించిన కృత్రిమ జలపాతం ఇక్కడ ప్రధాన ఆకర్షణగా నిలవనుందని స్పష్టం చేశారు. నగర ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. నగరంలోని పున్నమి ఘాట్ సమీపంలో గల బబ్బూరి గ్రౌండ్స్ లో జీవన్ సాగర్ ట్రేడ్ ఫెయిర్ 'దుబాయ్ వాటర్ ఫాల్స్' ఎగ్జిబిషన్ ప్రారంభమైంది. ముఖ్య అతిథి గా ప్రముఖ పారిశ్రామికవేత్త బబ్బూరి భూపాల్ చౌదరి విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ఎగ్జిబిషన్ ను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం వాటర్ ఫాల్స్ ని చూసి ఆశ్చర్య చకితులయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్యఅతిథి బబ్బూరి భూపాల్, ఎగ్జిబిషన్ ప్రొప్రైటర్ జి మోహన్రావు, ఎగ్జిబిషన్ మేనేజర్ పి. కృష్ణ తదితరులు మాట్లాడుతూ ఈ ప్రదర్శన మే 1వ తేదీ నుంచి జూన్ 17 వరకు కొనసాగుతుందన్నారు. కృత్రిమ జలపాతం ఇక్కడ ప్రధాన ఆకర్షణగా నిలవనుందన్నారు. వేసవి సెలవుల్లో ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేందుకు ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన 100కు పైగా వాణిజ్య స్టాళ్లు ఉన్నాయని, జువెలరీ, గాజులు, పాదరక్షలతో పాటు చిన్నారులు, పెద్దల కోసం వాటర్ బోట్, జెయింట్ వీల్, కొలంబస్, టోరా టోరా వంటి అత్యాధునిక రైడ్లను అందుబాటులో ఉంచామన్నారు. సందర్శకుల కోసం నోరూరించే మిర్చి బజ్జీ, గోబీ మంచూరియా, చాట్ వంటి వివిధ రకాల ఆహార పదార్థాలతో కూడిన ఫుడ్ కోర్టులను ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు. భద్రతా పరంగా కలెక్టర్, పోలీసు కమిషనర్ మరియు అగ్నిమాపక శాఖ అధికారుల సూచనల మేరకు ఐదు ఫైర్ ఎగ్జిట్లు, అగ్నిమాపక పరికరాలను సిద్ధం చేసినట్లు జీవన్ సాగర్ ట్రేడ్ ఫేర్ నిర్వాహకులు వెల్లడించారు. నగర ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ ప్రదర్శనను విజయవంతం చేయాలని వారు కోరారు.

**CHANGE OF HUSBAND NAME**

I, **DASARI NIRMALA (Old Name), W/o. Dasari Srinivasa Rao**, R/o. 8-3-4/9, Raja Sree Towers, Kamayya Thopu, Vijayawada, NTR District-520007, A.P. India. I have changed my name as **DASARI NIRMALA (New Name), W/o. Dasari Srinivas**. Hereafter my name is known as **DASARI NIRMALA (New Name), W/o. Dasari Srinivas.**

## మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి - తన్నీరు

-పదవతరగతి క్లాస్ టాపర్స్ కు అభినందనలు



**జగ్గయ్యపేట,మే 1 (వార్తాప్రభ) :** పదవతరగతి క్లాస్ టాపర్స్ కు అభినందనలు తెలియజేసిన స్కూల్ కరస్పాండెంట్ మరియు జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు. ఈ ఫలితాలను స్ఫూర్తిగా తీసుకొని రాబోయే రోజులలో చదివే ప్రతి కోర్సులోను ఇదేవిధమైన పట్టుదల కలిగి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని 10వ తరగతి ఫలితాలలో స్కూల్ టాపర్స్ కు ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ మరియు జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు తెలిపారు. 592/600 మార్కులతో స్కూల్ టాపర్ గా నిలిచి అత్యుత్తమ ప్రదర్శన కనపరచిన కోలేటి తేజస్విని మరియు రెండు, మూడు, నాలుగు స్థానాలలో నిలిచిన బత్తుల తరుణ్ కుమార్ 588/600, తూము జ్యోతిర్మయి 587/600, ప్రసాదం దేవిప్రియ 586/600 లను వారి తల్లిదండ్రుల సమక్షంలో విజ్ఞాన్ స్కూల్ ఆవరణలో శాలువా మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి, ప్రిన్సిపాల్ అలెక్స్ జోసెఫ్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాస్తి వెంకట్‌కు సీఎం చంద్రబాబు కితాబు....



**గుడ్లవల్లేరు,మే 1 (వార్తాప్రభ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మండల కేంద్రంలోని డాక్టర్ ఎల్ వి ప్రసాద్ వైద్య విజ్ఞాన సంస్థ భవనాన్ని శుక్రవారం ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ భవనాన్ని రూ.15కోట్లతో నిర్మించిన స్థానికులు, ప్రముఖ సువెల్ ఫార్మా అధినేత జాస్తి వెంకట్ జీవితం ధన్యమైందన్నారు. సమాజంలో ఎంతోమంది పేదలకు వైద్య సేవలను అందించేందుకు ఉపయుక్తమైన ఈ హాస్పటల్‌ను నిర్మించేందుకు దోహదపడిన జాస్తి వెంకట్ అందరికీ ఆదర్శప్రాయులని చంద్రబాబు కితాబిచ్చారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రదేశాలను పర్యటించే ప్రదేశాలను పరిశీలించారు. స్వయంగా చంద్రబాబు హాస్పటల్‌ను సందర్శించి అందులోని వివిధ విభాగాలను పరికరాలను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. దాతలు జాస్తి వెంకట్ వారి కుటుంబీకులతో ముఖ్యమంత్రి కాసేపు ముచ్చటించారు. భవనం ముంగిట ముఖ్యమంత్రి వైద్య సంస్థ సిబ్బందితో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. ఈ పర్యటనలో ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, కామినేని శ్రీనివాస్, గద్దె రామ్మోహన్, ఎంపీ వల్లభనేని బాలశౌరి, రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు డాక్టర్ సీఎల్ వెంకట్రావు, శేషాద్రిరావు ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్యం డాక్టర్ నాగేశ్వరరావు వల్లూరుపల్లి, వల్లూరుపల్లి సత్యనారాయణరావు(బాబ్జి), ముసునూరి శ్రీనివాసరరావు, మాజీ సర్పంచి కొడాలి రామరాజు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, గుడివాడ ఆర్డిఓ జి బాలసుబ్రమణ్యం, మచిలీపట్నం ఆర్డిఓ సాంబశివరావు, వైద్య సంస్థ డైరెక్టర్ కిరణ్ కుమార్, తహసిల్దార్లు బి.లోకరాజు, హరినాథ్, వైజాగ్ సంస్థ ఇన్చార్జి స్వాములు, పాపయ్య తదితర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కీలకమైన శాఖలో సమర్థవంతమైన ఉద్యోగి వి.వి. ప్రసాద్...

● మీడియా సమన్వయంలో ప్రసాద్ ది తనదైన ముద్ర.. ● ప్రసాద్ సేవలు మరి కొంత కాలం అవసరం ● జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ.





**విజయవాడ, మే 1 (వార్తాప్రభ) :** అత్యంత కీలకమైన సమాచార పౌర సంబంధాల శాఖలో వి.వి.ప్రసాద్ సమర్థవంతమైన సేవలతో వృత్తికి వన్నె తెచ్చారని ఆయన సేవలు మరి కొంత కాలం అవసరమని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ అన్నారు. సమాచార పౌరసంబధాల శాఖ జిల్లా పౌర సంబంధాల కార్యాలయంలో ఎ.వి.సూపర్ వైజర్ గా పనిచేసి పదవీ విరమణ చేసిన వి.వి. ప్రసాద్ మీడియా ప్రతినిధుల ఆత్మీయ కలయిక కార్యక్రమం శుక్రవారం నగరంలోని హనుమాన్ పేట నందు గల ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ మీడియాను సమన్వయం చేయటం కీలకమైన అంశం అన్నారు. వి.వి. ప్రసాద్ ప్రభుత్వ కార్యక్రమాలలో ఎటువంటి సమస్యలు రాకుండా మీడియాను చాలా అద్భుతంగా సమన్వయం చేశారని అభినందించారు. తన 13 ఏళ్ల సర్వీసులో వి.వి.ప్రసాద్ వంటి ఉత్తమ కోఆర్డినేటర్‌ను ఎక్కడా చూడలేదని, తన టీం ఎన్‌టిఆర్‌లో ఒక ప్రధానమైన ఎసెట్ అని అన్నారు. సమర్థవంతమైన సేవలందిస్తున్న ప్రసాద్ పదవీ విరమణ పొందడం తనకు ఇష్టం లేదని, ఆయన సేవలు జిల్లాకు ఇంకా అవసరమన్నారు. అందుకే ఆయనను తిరిగి నియమించాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. వృత్తిపరంగానే కాకుండా వ్యక్తిగతంగా కూడా వి.వి.ప్రసాద్ చాలా మంచి మనిషి అన్ని తనకు కుటుంబ సభ్యుడులాంటి వాడని అన్నారు. ఆయన తిరిగి పునర్:నియామకం జరిగేలా అవసరమైన చర్యలు సమాచార శాఖ అధికారులు తీసుకోవాలని కోరారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని అనంతరం కుటుంబ సభ్యులతో అనందమైన జీవితం, ఆరోగ్యం సంతోషంగా ఉండాలని కలెక్టర్ డా.జి. లక్ష్మీశ ఆకాంక్షించారు. సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ పి. కిరణ్‌కుమార్ మాట్లాడుతూ సమాచార శాఖలో సమర్థవంతమైన సేవలందిస్తున్న వారిలో వి.వి. ప్రసాద్ ఒకరని అన్నారు. ఉద్యోగ ప్రస్థానం సినీ అపరేటర్‌గా ప్రారంభమైనప్పటికి ఫోటోగ్రాఫర్‌గా పిఆర్‌వోగా మీడియా సమన్వకర్తగా అసమానమైన సేవలందించి మంచి గుర్తింపు పొందన్నారు. జాయింట్ డైరెక్టర్ ఐ. సూర్యచంద్రరావు మాట్లాడుతూ ఉద్యోగ పరంగా సేవలందించడంతో పాటు ప్రతి ఒక్కరికి వ్యక్తిగతమైన సేవలు అందించడంతో వి.వి. ప్రసాద్ తనదైన ముద్ర వేసుకున్నారని ఆయనకు అప్పగించిన ఎటువంటి క్లిష్టతరమైన పనినైన అత్యంత చాకచక్యంతో సులువుగా పూర్తి చేసి అధికారులతో శభాష్ అనిపించుకునేవారు. జాయింట్ డైరెక్టర్ టి. కసూరి మాట్లాడుతూ సమాచార శాఖ ఉద్యోగులలో వి.వి. ప్రసాద్‌కు మంచి గుర్తింపు ఉందని ఆయనపనితీరు ఆదర్శవంతంగా తీసుకోవాలని ముఖ్యంగా మీడియా ప్రతినిధులతో ఉద్యోగిగా కాకుండా కుటుంబ సభ్యునివలే ఆదరాభిమానాలు పొందరన్నారు. పదవీ విరమణ పొందిన వి.వి.ప్రసాద్ మాట్లాడుతూ 29 ఏళ్ళుగా విజయవాడలో సమాచార శాఖ ద్వారా మీడియా మిత్రులకు సేవలందించే భాగ్యం కల్పించి నందుకు ఆయన భగవంతుడికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. 1997లో అప్పటి జిల్లా కలెక్టర్ శ్రీమతి చిత్ర రామచంద్రన్ కాలం నుండి ప్రస్తుత జిల్లా డా.జి. కలెక్టర్ లక్ష్మీశ వరకు అందరు కలెక్టర్ల వద్ద పని చేయడం తన అదృష్టమని పేర్కొన్నారు. ప్రస్తుత జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తన పనితీరును మెచ్చి, తనను తిరిగి నియామకం చేసేలా ప్రభుత్వానికి రాసిన సిఫార్సు లేఖను తన జీవితంలో అతిపెద్ద అవార్డుగా భావిస్తున్నానని ఆయన భావోద్వేగానికి లోనయ్యారు. తన పదవీ కాలంలో మీడియా మిత్రులు తనను ఒక కుటుంబ సభ్యునిలా, "ప్రసాద్ అన్న" అని పిలుస్తూ ఆదరించారని తాను పదవిలో ఉన్నా లేకపోయినా, ప్రాణం ఉన్నంత వరకు సమాచార శాఖకు, మీడియా మిత్రులకు తన వంతు సేవలు అందిస్తూనే ఉంటానని వి. వి ప్రసాద్ అన్నారు. కార్యక్రమంలో సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు ఎస్.వి. మోహనరావు, పి. రాజశేఖర్, కె. నారాయణరెడ్డి, ఎఎస్ వీరభద్రరావు, డిఐపిఆర్‌వో కె.వి. రమణరావు, పిఆర్‌వో జి. రాంబాబు, పింట్, ఎలక్ట్రానిక్ సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మేడే సందర్భంగా పెడనలో సిపిఐ వేడుకలు



**పెడన,మే 1 (వార్తాప్రభ) :** మేడే సందర్భంగా శుక్రవారం నాడుపెడనలోని పలు ప్రాంతాల్లో వేడుకలు జరిగాయి. పట్టణం లోని బ్రహ్మపురం పార్క్ వద్ద సిపిఐ ఎర్రజెండాను సీనియర్ కామ్రేడ్ కట్టా హేమ సుందర్రావు ఆవిష్కరించారు. ప్రదర్శనగా కృష్ణ తులసి థియేటర్ వెనక పల్లపాటి పెద్ద సుబ్బారావు స్తూపం వద్ద పడవల కోట్ ఎర్ర జెండా ఆవిష్కరించారు బస్టాండ్ సెంటర్లో పెడన మాజీ మున్సిపల్ చైర్మన్ బళ్ళ గురునాద్ రావు ఎర్రజెండా పుష్కరించారు అనంతరం బంగ్లా ముఠా కార్మిక సంఘం స్కూలు సెంటర్లో ఏ ఐ టి యుసి జండా ను కార్మిక సంఘ నాయకుల ఆవిష్కరించాడు ఈ సందర్భంగా వందలా ది మదికి రెడ్డు టవల్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కురుమ విగ్నేశ్వర రావు బట్ట రవీంద్ర రావు రావూరి భాస్కరరావు సిపిఐ పట్టణ కార్యదర్శి తుమ్మ చిన్న కొండయ్య పడవ కోటిలింగం భూషం బాలసుబ్రమణ్యం సబ్జా నాగేశ్వరరావు గుత్తి సాంబశివరావు కట్ట ఉమామహేశ్వర తదితరులు నాయకత్వం వహించారు

## ఎన్నికలు ఉన్నా లేకున్నా గ్రామాలలోనే ఆయన గమనం



**విస్సన్నపేట,మే 1 (వార్తాప్రభ) :** స్థానిక మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు పలు గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. కొందరు నాయకులు ఎన్నికల సమయంలో ప్రజల మధ్యకు వచ్చి సమస్యలు తెలుసుకుంటూ భరోసా ఇస్తూ ఉండటం చూడటం జరుగుతుంది. కానీ మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు మాత్రం ఎన్నికలు ఉన్నా లేకున్నా ప్రజల మధ్యనే నిరంతరం ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో ముఖాముఖి సమావేశాలు కావటం ఆయన దినచర్య పెట్టుకున్నారు.

## పన్ను కట్టని వారికి బంపర్ ఆఫర్




**విస్సన్నపేట,మే 1 (వార్తాప్రభ) :** స్వర్ణ పంచాయతీ సాఫ్ట్వేర్ మే మొదటి తేదీ నుండి ఓపెన్ అయిందని ఇప్పటివరకు పన్నులు జమ చేయని వారు జమ చేయవలసిందిగా గ్రామపంచాయతీ కార్యదర్శి హరికృష్ణ కుమార్ మీడియా సమావేశంలో తెలియజేశారు . అదే సమయంలో ప్రభుత్వం బంపర్ ఆఫర్ ఇచ్చిందని కట్టవలసిన సొమ్ములో ఐదు శాతం రిబేట్ ఇవ్వడం ఇంటి యజమానులకు శుభవార్త అని చెప్పారు. సర్వసాధారణంగా పన్నులు కట్టని వారికి అదనంగా జరిమానా వేయటం గతంలో జరిగేది అలాంటిది ఐదు శాతం రాయితీ ఇవ్వటం పట్ల ఇంటి యజమానులు మహాదానందం వ్యక్తం చేస్తున్నారు.

## బూత్ ఇంచార్జ్ రవితేజ యాదవ్ ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ



**చంద్రగిరి, మే 1 (వార్తాప్రభ) :** చంద్రగిరి మండలం కొత్తపేట విజయనగర్ కాలనీలో బూత్ ఇంచార్జ్ రవితేజ యాదవ్ ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వృద్ధులు, విధవలు, వికలాంగులకు ప్రభుత్వం అందిస్తున్న సామాజిక భద్రతా పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. పెన్షన్ పంపిణీ సందర్భంగా రవితేజ యాదవ్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎవరైనా లబ్ధిదారులు ఇంకా పెన్షన్ పొందకపోతే సంబంధిత అధికారులకు సమాచారం అందించి సమస్యలను పరిష్కరించేందుకు సహకరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ నివాసితులు, స్థానిక నాయకులు పాల్గొని ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పెన్షన్ సకాలంలో అందడం వల్ల తమ జీవనోపాధికి ఉపశమనం కలుగుతోందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.

## పెన్షన్ల పంపిణీలో ఏపీ నెంబర్ వన్



**నందిగామ,మే 1 (వార్తాప్రభ) :** పట్టణ శివారు అనాసాగరం డీవీఆర్ కాలనీ నందు శుక్రవారం ఉత్సాహంగా జరిగిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశాలతో వార్డు ఇన్చార్జి దుర్గి దేవి గోపికృష్ణ పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. దేశంలో అధిక మొత్తంలో పెన్షన్ మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం లో ఇవ్వడం జరుగుతుంది అని చెప్పడంతో పాటు త్వరలో కొత్త పెన్షన్లు మంజూరు అవుతాయని గోపికృష్ణ తెలిపారు.

# కాకినాడ నుండి మైసూరుకు వెళ్లే రైలు ప్రారంభం

- త్వరలో ఢిల్లీ, వారణాశి, జోద్పూర్, త్రివేండ్రంలకు కాకినాడ నుండి రైళ్లు
- ఎంపీ ఉదయ్ శ్రీనివాస్




**కాకినాడ,మే 1 (వార్తాప్రభ) :** కాకినాడ నుంచి వారంలో రెండు సార్లు మైసూరుకు వెళ్లే సూపర్ ఫాస్ట్ రైలును కాకినాడ పార్లమెంటు సభ్యుడు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ జండా ఊపి ప్రారంభించారు. శుక్రవారం కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్లో నిర్వహించిన రైలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ తంగెళ్లతో పాటు ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ హాజరయ్యారు. ఈ రైలు కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్ నుండి సోమ, శుక్రవారాల్లో ఉదయం 9 గంటలకు బయలుదేరి వెళ్తుంది. ఈ సందర్భంగా ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడారు. ఈ రైలు ప్రయాణం వల్ల ఎంతోమందికి ఉపయోగంగా ఉంటుందన్నారు. 75 కోట్ల రూపాయల వ్యయంతో అమృత్ భారత్ పథకంలో భాగంగా కాకినాడ, సామర్లకోట, తుని, పిఠాపురం రైల్వే స్టేషన్లో మరిన్ని సౌకర్యాలు అందుబాటులో తీసుకొస్తామన్నారు. కోస్తా రైల్వే కారిడార్ నిమిత్తం తాను పార్లమెంట్ దృష్టికి తీసుకొచ్చానని అలాగే తుని రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి కూడా తన వంతు కృషి చేస్తానన్నారు. కాకినాడ నుంచి ప్రయాణికుల సౌకర్యార్థం ఢిల్లీ, వారణాసి, జోధ్పూర్, త్రివేంద్రంలకు రైలు సర్వీసులు నడిపేందుకు కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసుకువెళ్లినట్లు ఎంపీ చెప్పారు. కాకినాడ నుండి మైసూరు వెళ్లే ఈ రైలు సుమారు 32 స్టేషన్లో ఆగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సూపర్వైజర్ కే శ్రీనివాస్ రావు, సిసిఎస్ ఇవి సుబ్బారావు, సిఆర్ఎస్ మోహన్ కుమార్, సీటిఐ డి సుబ్రహ్మణ్యం, టెలికం జెఇ కె ప్రద్యుమ్న, టిటిఐ టీఆర్ సాగర్, ఎలక్ట్రికల్ సత్యనారాయణతో పాటుగా జనసేనకు చెందిన పలువురు నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# చిక్కు ముడి విప్పేది ఎవరు బాస్!



**విస్సన్నపేట,మే 1 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో రైతు బజార్ ఏర్పాటు చేయాలని గతంలో వైసిపి ప్రయత్నించిన ప్రస్తుత కూటమి ప్రభుత్వ పరిపాలనలో ఏఎంసీ నందు తీర్మానం చేసిన మౌలిక వసతులు ఉన్న స్థల సేకరణ చిక్కుముడిగా ఉన్నదని విశ్వసనీయవర్గాల సమాచారం అందుతోంది. వివరాలు లోకి వెళితే నాడు వైసీపీ ప్రభుత్వంలో ఆనాటి ఏఎంసి చైర్మన్ మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి తాత్కాలిక రైతు బజార్ ను నాటి శాసనసభ్యులు కొక్కిలిగడ్డ రక్షణ నిధి చేతుల మీదుగా ప్రారంభించడం అందరికీ తెలిసిందే. ఆనాడు కొన్ని రాజకీయ సామాజిక సమీకరణల వలన బయట షాపులు ఉన్న వ్యాపారస్తులు తాత్కాలిక రైతు బజార్ నందు షాపులు తీసుకొని ఇక్కడ ద్వితీయ శ్రేణి కూరగాయలు అమ్ముతామని బయట మాత్రానికి తమ సొంత షాపులో ఫస్ట్ క్లాస్ కూరగాయలు దొరుకుతాయని ప్రచారం చేసుకోవడం జరిగింది. ఆ కారణంగా నెలపొడుపు నాటి చంద్రుని వలె దినదినభివృద్ధి చెందవలసిన రైతు బజార్ రోజు రోజుకి అమావాస్య చంద్రుని వలె క్షీణించడం జరిగింది. తరువాత కాలంలో రైతు బజార్ గురించి మాట్లాడిన వారు లేకపోవడం కొసమెరుపుగా చెప్పుకోవచ్చు . ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో ప్రజలకు మేలు చేసే లక్ష్యంగా నాణ్యమైన మన్నికైన కూరగాయలను సరసమైన రేట్లు అందించేందుకు తిరువూరు ఏఎంసి వైస్ చైర్మన్ కుక్కడపు వెంకట నాగేశ్వరరావు పట్టుదల మనోసంకల్పంతో తీర్మానం చేయించి ముందు అడుగు వేశారు. అక్కడితో ఆగకుండా తల సేకరణ విషయంలో ప్రజా ప్రతినిధులు మరియు అధికారులతో పలు ప్రాంతాలను మండల కేంద్రంలో వీక్షించగా స్థానిక బస్టాండ్ కు సంబంధించి దక్షిణ బాగానున్న మిగులు భూమి అన్ని రకాలుగా ఉపయోగకరంగా ఉంటుందని క్షేత్రస్థాయిలో ఒక ఆలోచన రావడంతో రైతు బజార్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లయింది . ప్రజల కోసం వారి ప్రగతి కొరకు సంపూర్ణ ఆరోగ్యం అందించేందుకు హోల్ సేల్ రేట్లు కు మేలు రకం కూరగాయలు అందరికీ అందేలా పథక రచన చేస్తున్నట్టు తెలుస్తోంది. లక్ష్యం మంచిదేనా ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్న వీరేశలింగం అలియాస్ వీరన్న చెరువు భాగం స్థలం ఆర్టీసీ అండర్ లో ఉండటంతో జిల్లా కలెక్టర్ మరియు ఆర్టీసీ ఆర్ఎం, తిరువూరు ఏఎంసీ, తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్( చిన్ని) సంయుక్త నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి ఉండటంతో వీరి కలయిక ఎప్పుడని సర్వత్రా ఎదురుచూస్తున్నారు. కింద నుంచి పై స్థాయి వరకు టిడిపి ప్రజాప్రతినిధులే ఉన్న వీరి కలయిక లో జాప్యం కలగటం మిలియన్ డాలర్ల ప్రశ్న అని చెప్పాలి.

# 97% రికార్డు సృష్టించిన వికాస్ టెన్త్ విద్యార్థులు




**విసన్నపేట,మే 1 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో వికాస్ స్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో 169 మంది హాజరు కాగా 164 మంది ఉత్తీర్ణులై అద్భుత ప్రతిభ కనబరిచినట్లు వికాస్ విద్యాసంస్థల డైరెక్టర్ నరేడ్ల వేమన నర్సిరెడ్డి మీడియా సమావేశంలో తెలియజేశారు. కనపర్తి సాయి లిఖిత, పెద గమల్ల లీనాశ్రీలు 600 మార్కులకు 591 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు చెప్పారు. మలరాజు యశస్విని 586 మార్కులు ద్వితీయ స్థానం పగడాల యామిని ఉమామహేశ్వరి 583, బత్తుల లహరి 582 అత్యున్నత మార్కులు సాధించారని ఆమె తెలియజేశారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ నర్సిరెడ్డి మాట్లాడుతూ, 550 పైగా మార్కులు 27 మంది, 500 మార్కులు 57 మంది విద్యార్థులు సాధించారని మొత్తం 169 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని వివరించారు. సబ్జెక్టుల వారీగా తెలుగులో ఐదుగురు , హిందీలో ఇద్దరు, గణితంలో ఎనిమిది మంది, సైన్స్లో ఒక్కరు, సోషల్లో నలుగురు విద్యార్థులు 100కి 100 మార్కులు సాధించి విశిష్ట ప్రతిభ కనబర్చారని ఆయన తెలియజేశారు. చదువుకున్న వికాస్ హైస్కూలుకు, కన్నవారికి ఉన్న ఊరుకు మంచి పేరు తెచ్చిన వారందరికీ నర్సిరెడ్డి దంపతులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం జరిగిన అభినందన సమావేశంలో వికాస్ విద్యాసంస్థల అకడమిక్ అడ్వైజర్ కీర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉప ప్రధానోపాధ్యాయులు రాయుడు గోపి, పి. శ్రీనివాస రెడ్డి, ఇంచార్జి చెన్నకేశవ టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# అఖిల భారతీయ యాదవ మహాసభ తిరుపతి నగర అధ్యక్షులుగా సుబ్బు యాదవ్



**తిరుపతి,మే 1 (వార్తాప్రభ) :** అఖిల భారతీయ యాదవ మహాసభ తిరుపతి నగర అధ్యక్షులుగా సుబ్బు యాదవ్ను నియమించినట్లు సంస్థ వర్గాలు తెలియజేశాయి. ఈ నియామకాన్ని రాష్ట్ర అధ్యక్షులు లాక వెంగళరావు ఆధ్వర్యంలో, జాతీయ ఉపాధ్యక్షులు అన్నా రామచంద్ర యాదవ్ సమక్షంలో, జిల్లా అధ్యక్షులు అశోక్ సామ్రాట్ యాదవ్ విజయవాడలో ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సుబ్బు యాదవ్ మాట్లాడుతూ యాదవ సమాజ అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు. సమాజంలోని యువతకు విద్య, ఉపాధి అవకాశాల కల్పనతో పాటు సంఘ ఐక్యతను బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. యాదవ సమాజ సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ కృషి చేయాలని ఆకాంక్షించారు. తిరుపతి నగరంలో మహాసభ కార్యకలాపాలను విస్తరించడంతో పాటు సభ్యత్వ నమోదు కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం తిరుపతి నగర కమిటీని కూడా ఈ సందర్భంగా ప్రకటించారు. నగర అధ్యక్షులుగా సుబ్బు యాదవ్ బాధ్యతలు స్వీకరించగా, ఉపాధ్యక్షులుగా సునీల్ యాదవ్, దీపక్ యాదవ్, సద్ద సురేష్ యాదవ్లను నియమించారు. ప్రధాన కార్యదర్శులుగా అట్టిపల్లి ఈశ్వర్ యాదవ్, చంద్రగిరి సురేష్ యాదవ్లను ఎంపిక చేయగా, సెక్రటరీగా రమేష్ యాదవ్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా తిరుపతి నగర అధ్యక్షులుగా సుబ్బు యాదవ్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు యాదవ సమాజ ప్రముఖులు, నాయకులు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.

# సత్యదేవుని సన్నిధిలో అలరించిన రాజబాబు భక్తి సంగీత గీతాలాపన





**అన్నవరం, మే 1 (వార్తాప్రభ) :** దేవస్థాన చైర్మన్ ఐ.వి.రోహిత్ ,కార్యనిర్వహణాధికారి నల్లం చక్రధర్ రావు ల ఆధ్వర్యంలో శ్రీ సత్యదేవుని కల్యాణ బ్రహ్మోత్సవాల నిర్వహణ సందర్భంగా శుక్రవారం అన్నవరం లో టి.వి మరియు ఆకాశవాణి గాయకులు ,యాంకర్ కరక రాజుబాబు చే నిర్వహించబడిన" భక్తి సంగీత గీతాలాపన" ట్రాక్ షో కార్యక్రమాన్ని



ఆద్యంతం వీక్షించిన భక్తజనం ఆధ్యాత్మిక చింతనతో తన్మయత్వం చెంది హర్షధ్వానాలు తెలియజేశారు. అనంతరం దేవస్థాన అధికారులు గాయకుడు రాజుబాబును దుశ్శాలువతో అభినందిస్తూ ,నగదు పారితోషకంతో ఘనంగా సత్కరించారు.

## కార్మికుల పోరాట ఫలితమే 'మే' డే-ఎస్.లిల్లెమ్మ

- గణపవరంలో ఘనంగా కార్మిక దినోత్సవం 'మే డే' వేడుకలు
- కార్మికులకు నూతన వస్త్రాలు బహుకరించిన లిల్లెమ్మ




**మైలవరం(గణపవరం),మే 1 (వార్తాప్రభ) :** కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి పోరాడి సాధించుకున్న రోజే 'మే' డే అని విశ్వ జ్యోతి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్,సామజిక సేవాకర్త, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,రిటైర్డ్ తెలుగు ఉపాధ్యాయురా లు ఎస్.లిల్లెమ్మ అన్నారు. మండలంలోని గణపవరం గ్రామంలో కామ్రేడ్స్ సందిపాము పౌలు, సందిపాము ఇస్సాకు ల ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల కు ముఖ్యఅతిథిగా ఎస్.లిల్లెమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా లిల్లెమ్మ గ్రామ పెద్దలతో కలిసి ఎర్ర జెండా ఆవిష్కరించారు. కామ్రేడ్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. కార్మికుల హక్కుల సాధనకై పుచ్చలపల్లి సుందరయ్య అహర్నిశలు కృషి చేశారని, ఆయన ఆదర్శప్రాయుడని లిల్లెమ్మ కొనియాడారు. పుచ్చలపల్లి సుందరయ్య తన సేవలు దేశానికి అంకితం చేశారని అన్నారు. అనంతరం కామ్రేడ్ సందిపాము జయరాజు ని జ్ఞాపకార్థం కార్మికుల కు నూతన వస్త్రాలు బహూకరించారు. అలాగే కార్మికులకు అల్పాహారం అందించారు. ప్రజలకు సేవలకు అందిస్తున్న కామ్రేడ్స్ ని లిల్లెమ్మ, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ

- మండల టిడిపి తెలుగు మహిళా అధ్యక్షురాలు సంబారు నాగలక్ష్మి



**విస్సన్నపేట,మే 1 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు సంబారు నాగలక్ష్మి చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇచ్చిన మాట ప్రకారం వికలాంగ సోదరులకు 6000 రూపాయలు, వృద్ధాప్య వితంతు ఒంటరి మహిళ చేనేత గీత డప్పు కళాకారులు హెచ్ఐవి బాధితులకు నాలుగు వేల రూపాయలు పక్షవాత పీడితులకు తల సేమియా వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం నిర్ణయించిన పింఛన్లు అందించడం జరుగుతుందన్నారు.

## మేడే దినోత్సవం వేడుకలు



**తిరువూరు,మే 1 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మే డే సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి స్వామి దాస్ ఆధ్వర్యంలో 136వ మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని వైయస్సార్ టి యు సి జెండా ఆవిష్కరించిన స్వామి దాస్ అనంతరం ఆయన మాట్లాడుతూ కర్షక కార్మికుల పోరాటమే సాగించటం ద్వారా వెట్టి చాకిరీ విధానం స్వస్తి పలికింది రోజుకు ఎనిమిది గంటల పని 8 గంటల స్వంత పనులు 8 గంటల నిద్ర మూడు భాగాలుగా విభజించుకుంటేనే ఉంటేనే మనిషి ఆరోగ్యంగా ఉంటారని కార్మిక లోకం పోరాటానికి నాంది పలికింది నిజానికి ఇది 18వ దశాబ్దంలోనే మొదలైంది ఇప్పటి కూడా కార్మికులోకం వెట్టి చాకిరీ చేస్తూనే ఉన్నారు అనేక చట్టాలు వచ్చాయి అంతర్జాతీయ లేబర్ కోడి విధానం వచ్చిన కార్మికుల జీవితాలలో వెలుగునిండలేదు బాల కార్మికుల వ్యవస్థ నడుస్తూనే ఉంది ఇప్పటి కూడా 18 గంటలు కార్మికుల పని చేస్తూనే ఉన్నారు కొత్తగా నయా కార్మిక వర్గ దోపిడి సాఫ్ట్వేర్ కంపెనీలు రాత్రింబగళ్లు వారి శ్రమను దోపిడీ చేస్తున్నారు ఈరోజు నూతన పోకడలు వస్తా ఉన్నాయి వైయస్సార్సీపి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో కార్మిక లోకానికి అండగానే ఉంటుంది అని స్వామి దాస్ వెల్లడించారు

## రాష్ట్ర స్థాయి టాపర్ చిన్నారిని సత్కారించిన తలాటం హరీష్



**కాకినాడ/సంపర,మే 1 (వార్తాప్రభ) :** పదవ తరగతి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులలో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించిన సంపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని చిరంజీవి దుళ్ల చిన్నారి ని సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ విద్యార్థిని ఘనంగా సత్కరించి,ఆర్థిక సహాయం అందజేశారు. సంపరలో విద్యార్థిని ఇంటికి వెళ్లి ముందుగా తల్లిదండ్రులను, సన్మానించారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచే విధంగా తీర్చిదిద్దిన పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులను తలాటం అభినందించారు. భవిష్యత్తులో విద్యార్థిని చదువులకు ఏ అవసరం వచ్చినా ఫౌండేషన్ ద్వారా ఆర్థికంగా సహాయం అందిస్తామని తలాటం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ , ఉపాధ్యాయులు వడ్డి వెంకటేశ్వర్లు,ఫౌండేషన్ సభ్యులు పీడీ సునీల్, శేషాద్రి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా అక్రమ బోర్లు..

**కఠిన చర్యలు తప్పవు తహసిల్దార్ బైరెడ్డి రాజేష్ హెచ్చరిక...**




**కాప్రా సర్కిల్, మే 01 : (వార్తా ప్రభ)**కాప్రా పరిధిలో అనుమతులు లేకుండా అక్రమంగా బోర్‌వెల్స్ త్రవ్వించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ బైరెడ్డి రాజేష్ హెచ్చరించారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినా ఉపేక్షించబోమని, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. కాప్రా ప్రాంతంలోని ఈశ్వరిపురి కాలనీలో అనుమతులు లేకుండా బోర్ వేస్తున్నారనే సమాచారం అందడంతో రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించారు. ఎమ్మార్వో బైరెడ్డి రాజేష్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ స్వర్ణలతతో పాటు రెవెన్యూ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. విచారణలో ఎలాంటి అనుమతులు లేవని నిర్ధారణ కావడంతో బాలాజీ బోర్ వెల్స్ యంత్రాలను సీజ్ చేసి తాహసిల్దార్ కార్యాలయానికి తరలించారని తెలిపారు. ఏప్రిల్ 30న అశోక్ నగర్ కాలనీలో 'సాయి వెంకటేశ్వర బోర్ వెల్స్'పై చర్యలు తీసుకుని రూ.20 వేల జరిమానా విధించిన విషయాన్ని గుర్తు చేశారు. మధ్యవర్తులు "మేమే బోర్ వేయించడంలో పూర్తి బాధ్యతలు తీసుకుంటాం" అంటూ ప్రజలను మభ్యపెట్టి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇటువంటి మోసపూరిత చర్యలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇకపై అనుమతులు లేకుండా బోర్ వేయించే వారిపై కఠిన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయడం ఖాయమని తహసిల్దార్ బైరెడ్డి రాజేష్ హెచ్చరించారు. కార్యక్రమంలో కాప్రా రెవెన్యూ ఇన్స్పెక్టర్ స్వర్ణలత, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మికవర్గ పోరాటాలను బలోపేతం చేయాలి

**- 140 వ మేడే సందర్భంగా సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ అనుబంధ పిఓడబ్ల్యూ(విముక్తి) పెర్క సునీత**



**జవహర్ నగర్, మే 01:(వార్తా ప్రభ)**అమెరికన్ పెట్టుబడిదారీ ప్రభుత్వ పోలీసు తూటాలకు రక్తం చిందించిన చికాగో పోరాట కార్మిక అమరవీరుల సాక్షిగా భారతదేశంలో దోపిడీ, పీడన, అణిచివేతలకు వ్యతిరేకంగా కార్మికవర్గ పోరాటాలను భలోపేతం చేయాలని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ అనుబంధ ప్రగతిశీల మహిళాసంఘం (పిఓడబ్ల్యూ(విముక్తి)) సెంట్రల్ కమిటీ కార్యదర్శి పెర్క సునీత పిలుపునిచ్చారు. 2026, మే-1, శుక్రవారం రోజు మేడ్చల్, కాప్రా, జవహర్ నగర్ జీహెచ్ఎంసీ పరిధిలో గల వికలాంగుల కాలనీలో కవి, కళాకారుడు మేడశీను అధ్యక్షతన 140 వ మేడే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చికాగో పోరాట అమరుల చిహ్నమైన అరుణపతాకాన్ని పెర్క సునీత ఆవిష్కరిస్తూ, విప్లవ నివాళులు అర్పించారు. ఐ.ఎఫ్.టి.యు. జాతీయ కమిటీ మే-1 నుండి 7 వరకు గ్రామ, పట్టణ, బస్తీ, పారిశ్రామిక ప్రాంతాల్లో మేడేను ఘనంగా నిర్వహించాలని ఇచ్చిన పిలుపులో భాగంగా జరిగిన కార్యక్రమంలో రంగం అంజినేయులు, గోపాల్, తెలంగాణ ఉద్యమ కళాకారుల వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మరాణి తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## తెలంగాణ ఉద్యమ నేత గంధం రాములుకు ప్రభుత్వం చే శ్రమశక్తి అవార్డు ప్రధానం



**కూకట్ పల్లి, మే 1(వార్తప్రభ):** తెలంగాణ ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల, కార్మికుల ఉద్యోగుల కార్మికుల సంక్షేమం కోసం, నిరుద్యోగులకు ఉచిత జాబ్ మేళాలు పెట్టి అందరికి సేవ చేస్తున్న తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఉద్యమ నేత గంధం రాములుకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రమశక్తి అవార్డును అందజేసి సత్కరించింది. ఈ అవార్డు రవీంద్రభారతిలో జరిగిన మే డే ఉత్సవాల సందర్భంగా రాములుకి శ్రమశక్తి అవార్డును రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వి వెంకటస్వామి చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, కనీస వేతనాల మండలి బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్, కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఐఏఎస్ దాసరి హరిచందన, కమిషనర్ ప్రమీల ప్రైవేటు ఉద్యోగుల సంఘం నాయకులు గ్యార శ్రీనివాస్, కలకోటి సత్యనారాయణ, చంద్రశేఖర్, రవికుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# శ్రమ శక్తి అవార్డు అందుకున్న ఆరేపల్లి!!

**● రవీంద్రభారతిలో ఘనంగా అవార్డుల ప్రదానోత్సవం ● మంత్రి వివేక్ చేతుల మీదుగా అవార్డు స్వీకరణ ● సింగరేణి సంస్థకు గర్వకారణంగా నిలిచిన టైసన్ శ్రీనివాస్ ● కార్మిక వర్గాల్లో ఆనందం, అభినందనల వెల్లువ**



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 1 (వార్తాప్రభ ప్రతినిధి)**సింగరేణి సంస్థలో ఆర్జీవన్ ఏరియాకి చెందిన ఉద్యోగి ఆరేపల్లి శ్రీనివాస్ ప్రతిష్టాత్మకమైన "శ్రమ శక్తి అవార్డు"ను అందుకుని సంస్థకు గౌరవాన్ని తెచ్చారు. సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవంలో కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా ఈ అవార్డును స్వీకరించారు. కష్టపడే కార్మికులకు ప్రోత్సాహం కల్పించే ఈ అవార్డు అందుకోవడం ఆయన సేవలకు వచ్చిన గుర్తింపుగా భావిస్తున్నారు. సింగరేణి సంస్థలో ఆయన చేసిన కృషి, క్రమశిక్షణ, పనితీరు అందరికీ ఆదర్శంగా నిలిచాయి. సహోద్యోగులు, ఉన్నతాధికారులు ఆయనను అభినందిస్తూ ప్రశంసలు కురిపించారు. ఈ అవార్డు సింగరేణి కార్మికుల ప్రతిష్ఠను మరింత పెంచిందని పేర్కొన్నారు. కార్మిక వర్గాల్లో ఆనందం వ్యక్తమవుతూ, శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఆయన సాధించిన ఈ విజయంతో యువ కార్మికులకు ప్రేరణ కలిగిందని పలువురు అభిప్రాయపడ్డారు. కష్టానికి ఎప్పటికైనా ఫలితం దక్కుతుందని ఈ అవార్డు మరోసారి నిరూపించింది. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.

# లేబర్ కోడ్‌లపై పోరాటం ఆగదు!!

**● మేడే వేదికగా కేంద్రానికి సిపిఐ--ఏఐటియుసి హెచ్చరిక ● కార్మిక హక్కులపై దాడి, 8 గంటల పనిదినానికి ముప్పు ● మేడేలో మోగిన గళం, ఐక్యంగా పోరాడాలన్న పిలుపు**






**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 1 (వార్తాప్రభ ప్రతినిధి)** 141వ మేడే వేడుకలు గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో ఉత్సాహంగా నిర్వహించగా, సిపిఐ, ఏఐటియుసి నాయకులు కేంద్ర ప్రభుత్వంపై ఘాటైన విమర్శలు చేశారు. దేశ కార్మిక వర్గానికి నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్‌లను పూర్తిగా రద్దు చేసే వరకు నిరంతర పోరాటం కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను, మాట్లాడుతూ కార్మిక హక్కుల పరిరక్షణ కోసం మేడే స్ఫూర్తితో ఉద్యమాలను మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మిక చట్టాలను బలహీనపరుస్తోందని వారు ఆరోపించారు. దశాబ్దాలుగా పోరాడి సాధించిన హక్కులు ప్రమాదంలో పడుతున్నాయని, ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచే యత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. లేబర్ కోడ్‌ల అమలుతో ఉద్యోగ భద్రత, వేతన భద్రత తగ్గిపోవడంతో పాటు యూనియన్ల స్థాపనకు అడ్డంకులు ఏర్పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాత 29 కార్మిక చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ కార్మిక వర్గం ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# రాముని గుండాల కొండపై భక్తి వైభవం!!

**● శ్రీవారి కళ్యాణంతో మెరిసిన 20వ ఉత్సవాలు ● గోవింద నామస్మరణతో మారుమోగిన ఆలయం ● కోలాటాలు, భజనలతో భక్తి జలపాతం**



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 1 (వార్తాప్రభ ప్రతినిధి)** వైశాఖ శుద్ధ పౌర్ణమి సందర్భంగా రాముని గుండాల కొండపై వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం 20వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ప్రకృతి ఒడిలో ఉన్న ఈ పవిత్ర క్షేత్రంలో శ్రీదేవి, భూదేవి సమేతంగా స్వామివారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఆలయ ప్రాంగణాన్ని భక్తి భావంతో నింపేశారు. 'గోవింద' నామస్మరణలతో ఆ ప్రదేశం మారుమోగగా, ఆధ్యాత్మిక వాతావరణం మరింత ముదిరింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సింగరేణి స్కౌట్ అండ్ రోవర్స్ సభ్యులు క్రమశిక్షణతో సేవలు అందించారు. శ్రీవారి సేవలో భాగంగా మహిళా కోలాట బృందాలు చేసిన ప్రదర్శనలు, భజన మండళ్ల సంకీర్తనలు భక్తులను భక్తిరసంలో ముంచెత్తాయి. కళ్యాణోత్సవం అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయడంతో పాటు భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలు భక్తులలో భక్తి, ఆనందం, ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపాయి. సమగ్ర ఏర్పాట్లతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులను భక్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మేడి తిరుపతి, శివ ప్రసాద్, గున్నాల శ్రీనివాస్, గంగాధర్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రగతికి రథచక్రాలు కార్మికులు...శ్రమజీవులకు స్ఫూర్తి మేడే

**సీఎం చంద్రబాబు హయాంలోనే కార్మికులకు న్యాయం**
**ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**
**ఇబ్రహీంపట్నంలో టీఎన్టియుసీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు.**



**ఇబ్రహీంపట్నం,మే01(వార్తా ప్రభ ప్రతినిధి)**దేశ, రాష్ట్ర ప్రగతికి రథచక్రాలు కార్మికులు, ప్రపంచవ్యాప్తంగా శ్రమజీవులకు స్ఫూర్తి మేడే అని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. ఇబ్రహీంపట్నం ఏ కాలనీ వద్ద టిఎన్టియుసి ఆధ్వర్యంలో మేడే వేడుకలను శుక్రవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. కార్మిక సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ కార్మిక ఐక్యతకు వారి, గౌరవానికి ప్రతీక మేడే అని పేర్కొన్నారు. రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే పరిశ్రమల ఏర్పాటు ముఖ్యమని, పరిశ్రమలు నడవాలంటే అందులో పనిచేసే కార్మికులు ఎంతో కీలకమన్నారు. వీటీపీఎస్ కార్మికులకు సీఎం చంద్రబాబు ఎప్పటికీ శ్రేయోభిలాషి అన్నారు. సీఎం చంద్రబాబు హయాంలోనే క్యాజువల్ లేబర్ క్రమబద్ధీకరణ, పే స్కేల్ సక్రమంగా చెల్లించినట్లు గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు క్రమం తప్పకుండా అధికారంలో ఉన్నట్లయితే నేడు కార్మికుల జీవితాల్లో మరిన్ని వెలుగులు ఉండేయన్నారు. కార్మికుల భుజంపై గన్ను పెట్టి చంద్రబాబు ని ఓట్ల కోసం ఆనాడు చంద్రబాబుని, తెలుగుదేశం పార్టీని కాల్చడం జరిగిందన్నారు. 2019 ఎన్నికల్లో వీటిపిఎస్ క్యాజువల్ లేబర్ను క్రమ బద్ధీకరిస్తామని ఇస్తానని పాదయాత్ర సమయంలో ఇబ్రహీంపట్నం రింగు సెంటర్లో జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. అతను మాటలు నమ్మి ఆ సమయంలో ఎన్నికల్లో తను కూడా కార్మికులకు హామీ ఇచ్చానన్నారు. వీటీపీఎస్లో అటెండర్లు కూడా లక్షల జీతాలు వస్తున్నాయని, మళ్లీ వాళ్లకి క్రమబద్ధీకరణ అవసరమా అంటూ తనపై అప్పటి సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారన్నారు. కార్మికుల క్రమబద్ధీకరణపై మాట మార్చిన జగన్మోహన్ రెడ్డి వైఖరిని అప్పట్లోనే తను కార్మికులకు వెల్లడించారని తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏనాడు వీటీపీఎస్ కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. ఇందుకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కూడా సహకరించాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు ఊబిలోకి నెట్టిందన్నారు. ప్రతి నెల ఒకటో తారీఖున జీతాలు చెల్లించలేని స్థితిలో గత ప్రభుత్వం ఉందన్నారు. దాదాపు రూ.1.50 లక్షల కోట్లు గుత్తేదారులకు గత ప్రభుత్వం బకాయిలు పెట్టిందన్నారు. ఇప్పటికే ఆర్థిక పరిస్థితి కొంతవరకు గాడిలో పడిందని రానున్న కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మరింత చక్కబడుతుందన్నారు. ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి నేతలు, కార్మిక సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మైలవరం నియోజకవర్గంలో 40,022 మందికి రూ.17.28 కోట్ల పింఛన్లు

**ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**



**ఇబ్రహీంపట్నం,మే 01(వార్తా ప్రభ ప్రతినిధి):**ఎన్టీఆర్ భరోసా పథకం కింద మైలవరం నియోజకవర్గంలో 40,022 మందికి రూ.17.28 కోట్ల పింఛన్ సొమ్మును ఈ నెల పంపిణీ చేస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం ఫెర్రీలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్లను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు, కూటమి నేతలు శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. రెడ్డిగూడెం మండలంలో 7,061 మందికి రూ.3.03 కోట్లు, మైలవరం మండలంలోని 9,387 మందికి రూ.4.06 కోట్లు, విజయవాడ రూరల్ మండలంలోని 5,310 మందికి రూ.2.32 కోట్లు, జి.కొండూరు మండలంలోని 8,405 మందికి రూ.3.59 కోట్లు, ఇబ్రహీంపట్నం మండలంలోని 4,681 మందికి రూ.2.01 కోట్లు, కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 5,178 మందికి రూ.2.27 కోట్లు మంజూరయ్యాయి. ఇవికాక స్పౌజ్ కేటగిరీ కింద మరి 50 మందికి నూతనంగా పెన్షన్లు మంజూరు అయినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఎన్ని ఆర్థిక ఇబ్బందులు వున్నా ప్రతి నెలా క్రమం తప్పకుండా పింఛన్లను అందజేస్తున్నట్లు వెల్లడించారు. పేదల సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు పింఛన్ల పంపిణీ నిదర్శనమన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## కుషాయిగూడ లో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**ముఖ్య అతిథిగా హాజరైన మందమల పరమేశ్వర్ రెడ్డి.**



**కాప్రా,మే 01:(వార్తా ప్రభ)**కుషాయిగూడ బస్టాండ్ సెంటర్ లో 54 అడగుల విగ్రహం శ్రీ హనుమాన్ దేవాలయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరిగింది. విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఆలయ కమిటీ ప్రతినిధులతో ప్రత్యేక పూజలు చేశారు. ఉప్పల్ నియోజకవర్గం ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ కార్పరేటర్ ధనపాల్ రెడ్డి, కాసుల పోచయ్య గౌడ్, మేడ్చల్ మల్కాజిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్, అంజి రెడ్డి, కాప్రా సాయి గౌడ్, నీరజ రెడ్డి, వర లక్ష్మి, అజీజ్, ప్రకాష్ రెడ్డి, క్రాంతి కుమార్, రఘు, సతీష్ గౌడ్, టిల్లు ముదిరాజ్, శ్యామ్, చరణ్, రాకేష్, శ్రీహరి, నవీన్ , శివ, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## కొలగాని ప్రసాద్ స్తూపం వద్ద మే డే వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, సిరిపురం సిపిఐ శాఖ నాయకులు బొడ్డు కేశవరావు మేరా మహేష్ కుమార్ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి కోమారి హనుమంతరావు అధ్యక్షతన కొలగాని, ప్రసాద్ స్తూపం వద్ద రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరీ, పాపారావు 141 వా మేడే సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం మేయర్ మూడు గణేష్ పాల్గొని మాట్లాడుతూ1886 వా సంవత్సరంలో అమెరికాలోని చికాగో నగరంలో ఎంతోమంది కార్మికులు ఉద్యమాలు చేసి పోరాటాల ద్వారా సాధించుకున్నది ఈ మేడే అని అన్నారు కేంద్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలుగా మార్చడం కోసం కుట్రలు చేస్తుందని దీనిపై కార్మికులు పోరాడాల్సి సమయం వచ్చిందని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్య దస్రు సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల రాములు ఏఐటీయూసీ మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్ సిపిఐ మండల సహాయ కార్యదర్శి లావుడియా గోపి సిపిఐ టౌన్ సిపిఐ మండల నాయకులు వీర్ల దుర్గాప్రసాద్ మేకల వెంకటేష్ గడ్డం రాజేందర్ దండు సురేష్ దండు నాగేశ్వరరావు కుమారి కృష్ణ వీర్ల లింగేష్ కొల్లూరు వెంకట్ హమాలి సంఘం నాయకులు లక్ష్మయ్య సిపిఐ నాయకులు ప్రజాసంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పాంచాహ్నిక అష్టకుండాత్మక శ్రీ రామాయణ మహా యజ్ఞ మహోత్సవాలు...



**కూకట్ పల్లి,మే 1(వార్తప్రభ):**కూకట్‌పల్లి లోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శ్రీ హనుమా, గరుడ మూర్తుల విగ్రహ స్థాపన ప్రయోక్తంగా నిర్వహిస్తున్న పాంచాహ్నిక అష్టకుండాత్మక శ్రీ రామాయణ మహా యజ్ఞ మహోత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ మహాయజ్ఞ మహోత్సవాల్లో కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆహ్వానం మేరకు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీని కూకట్‌పల్లి బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. అనంతరం ఈటెల రాజేందర్ శ్రీ సీతారామచంద్ర స్వామివారి దివ్య దర్శనం చేసి, ప్రతిష్టాపనకు సిద్ధంగా ఉన్న గరుడ, హనుమాన్ విగ్రహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈటెల మాట్లాడుతూ శ్రీ రామాయణ మహా యజ్ఞాలు సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, భక్తి, సంస్కృతి, సంప్రదాయాలను తరతరాలకు అందించే గొప్ప వేదికలని అన్నారు. ఇటువంటి మహోత్సవాలు హిందూ సంస్కృతి పరిరక్షణకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు, స్థానిక ప్రముఖులు, రామభక్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## జనసేనాని మాస్టర్ ప్లాన్.....ముహూర్తం ఫిక్స్ !

: జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజకీయాలను బాగానే అలవరచుకున్నారని ఆయన పార్టీ పరంగా అనుసరిస్తున్న వైఖరిని చూసిన వారు చెబుతారు. పొత్తులతో 2024 ఎన్నికల్లో అధికారంలోకి రావడం వెనక ఆయన రాజనీతి దాగుందని అంటారు. ఒంటరిగా ఉంటే గెలుపు పిలుపు వినిపించదు. అదే జత కూడితే అందరికీ మేలు అన్నది గ్రహించిన పవన్ నాడు పొత్తులతో వేసిన ఎత్తులతో ఈ రోజు జనసేన అధికారంలో ఉండగలుగుతోంది. ఇక 2029 లోనూ ఇదే కూటమితో కలసి ప్రయాణించాలని పవన్ భావిస్తున్నారు. పదే పదే ఇదే విషయాన్ని కూడా ఆయన చెబుతూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో కూటమి పార్టీల మధ్య ఐక్యత కో ఆర్డినేషన్ మరింతగా ఉండాలని ఆయన భావిస్తున్నారు. దాంతో పాటు జనసేన నేతలలో ఉన్న అసంతృప్తిని కూడా గ్రహించి దానిని పోగొట్టాలని అంతా కలిసికట్టుగా ముందుకు సాగాల్సిన అవసరాన్ని అనివార్యతను కూడా తెలియచేయాలని నిర్ణయించుకున్నారు. జిల్లా టూర్లతో శ్రీకారం : అధికారంలో ఉన్న పార్టీలు సాధారణంగా పార్టీ నేతలతో మీటింగ్స్ పెట్టవు. ప్రభుత్వ కార్యక్రమాలకే సమయం సరిపోతుంది. జనసేన విషయంలో కూడా గడచిన రెండేళ్ళలో అదే జరిగింది. పవన్ అధికారిక బాధ్యతలతో తలమునకలుగా ఉంటూ పార్టీని కొంచెం పక్కన పెట్టారు అన్న విమర్శలు వచ్చాయి. అందుకే రెండేళ్ళ కూటమి పాలన పూర్తి అవుతున్న సందర్భంగా ఆయన జిల్లా టూర్లకు వెళ్లబోతున్నారు. ఈ టూర్ల లక్ష్యం అంతా పార్టీ కోసమే అని చెబుతున్నారు. ప్రతీ జిల్లాలో పర్యటించడం ఆయా జిల్లాలోని నియోజకవర్గాల నేతలతో సమావేశం కావడం గ్రౌండ్ లెవెల్ రియాలిటీస్ ని పరిశీలించి ఆకళింపు చేసుకుని తగిన విధంగా రియాక్ట్ కావడం అన్నది లక్ష్యంగా చేసుకుని పవన్ జిల్లాలకు రానున్నారు అని అంటున్నారు. ఇక ఆగస్టులో స్థానిక ఎన్నికల నగరా మోగనుంది. దాని కంటే ముందే జిల్లాల పర్యటన చేపట్టాలని పవన్ నిర్ణయించారు. స్థానిక ఎన్నికల్లో జనసేన నేతలకు ఎక్కువ సీట్లు ఇప్పించుకోవడం ద్వారా క్షేత్ర స్థాయిలో పార్టీ బలపడేందుకు బాటలు వేయాలని పవన్ చూస్తున్నారు కష్టించి పనిచేసే వారిని గుర్తించడంతో పాటు కూటమిలో సమస్యల వల్ల ఇబ్బంది పడుతున్న వారిని కూడా పిలిచి విషయం కనుక్కొని అంతా చక్కదిద్దాలన్నది పవన్ ఆలోచనగా ఉంది. అదే విధంగా సమస్యలు పెద్దవిగా ఉంటే రాష్ట్ర స్థాయిలో కూటమి నేతల కో ఆర్డినేషన్ సమావేశంలో వాటిని ప్రస్తావించి పరిష్కరించాలని కూడా ఆయన నిర్ణయించుకున్నారని చెబుతున్నారు జనసేన గెలుపు కోసం పనిచేసిన కార్యకర్తలు లక్షల్లో ఉన్నారు. వారితో నేరుగా పవన్ సమావేశం అవుతారు అని అంటున్నారు. పార్టీలో వారికి ప్రాధాన్యత పెంచడం పదవులలో అవకాశం కల్పించడం ప్రభుత్వంలో వారికి తగిన గుర్తింపు ఇవ్వడం అన్నది అధినేత హోదాలో పవన్ ఒక భరోసా ఇస్తారని అంటున్నారు. జనసేన క్యాడర్ అయితే ఒకింత నిరాశలో ఉంది అని వార్తలు అయితే ఉన్నాయి. దాంతో వారిలో నైరాశ్యం పోగొట్టు సరికొత్త జోష్ ని తెచ్చేందుకు పవన్ జిల్లా పర్యటనలు దోహోదపడతాయని అంటున్నారు. ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్న పవన్ మే నెల ఎండలు తగ్గిన తరువాత జూన్ నుంచి తన జిల్లా యాత్రలకు శ్రీకారం చుడతారు అని అంటున్నారు.

### అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఎక్కడున్నా......

## అక్కడికి వచ్చి పింఛన్లు అందజేత

### హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు



**విజయవాడ పశ్చిమ మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 149 వ,సచివాలయం కి చెందిన మౌలిక సదుపాయాల కార్యదర్శి బ్రహ్మారెడ్డి పింఛను లబ్ధిదారులకు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారు ఎక్కడున్నా అక్కడికే వెళ్లి పింఛన్లు అందించడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. 149 వ,సచివాలయం పరిధిలోని ఫ్రైజర్ పేటకు చెందిన మోతపోతుల సీతామహాలక్ష్మి ఎలియాస్ మాధవి ఆరునెలల క్రితం ఇంట్లో జారి పడగా తొంటి ఎముక విరిగింది. ఆమె ప్రస్తుతం 48 వ, డివిజన్ పరిధిలోని బంగారయ్య కొట్టు సెంటర్ లో నివాసం ముంటుంది. శుక్రవారం ఉదయం బ్రహ్మారెడ్డి ఆమె ఎక్కడ ఉంటుందో ఆరా తీసి అక్కడికే వచ్చి ఆమెకు పింఛను అందించారు. దాంతో లబ్ధిదారులు బ్రహ్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## పింఛన్ లబ్ధిదారులకు సకాలంలో పింఛన్ పంపిణీ

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం ఉదయం టిటిడి కళ్యాణ మండపం రోడ్డు, ఐనాక్స్ థియేటర్, నాగేశ్వరావు పంతులు రోడ్డు, బి ఆర్ టీ ఎస్ రోడ్, సత్యనారాయణపురం ప్రాంతాలని పర్యటించి పారిశుధ్య నిర్వహణ పరిశీలించారు. బావాజీ పేట పరిసర ప్రాంతాలని పర్యటించి ఎన్టీఆర్ భరోసా పింఛను లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు.ఆ ప్రాంతాల్లో గల పింఛను లబ్దిదారుల ఆధార్ కార్డు పరిశీలించి, ఫేస్ రికగ్నిషన్ సిస్టం (ఎఫ్ ఆర్ ఎస్ ) ద్వారా చెక్ చేసి పింఛన్ డబ్బులు అందించారు. వారితో మాట్లాడి వాళ్లకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ప్రతినెల పింఛను వస్తుందా లేదా, ఇంటికి వచ్చి ఇస్తున్నారా లేదా, ఎంత డబ్బులు ఇస్తున్నారు లాంటి ప్రశ్నలు వాళ్ళని అడిగి, ప్రతినెలా ఇస్తున్న పింఛను తీరును పరిశీలించారు. ఆ ప్రాంతంలో గల ప్రజలతో స్వయంగా మాట్లాడి ప్రతినెల పెన్షన్ వస్తుందా లేదా? ఎంత పెన్షన్ వస్తుంది? ఇతర సమస్యలు ఏమైనా ఉన్నాయా అనిమాట్లాడి తెలుసుకున్నారు. ప్రతి నెల సమయానికి పెన్షన్ సిబ్బంది అందిస్తున్నారని ఎటువంటి సమస్యలు లేదని వారు తెలుపగా సంతృప్తి చెందారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అక్కడున్న పింఛన్ లబ్ధిదారులకు స్వయంగా తానే ఎఫ్ ఆర్ ఎస్ తీసి పింఛన్ డబ్బులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మధ్యాహ్నం మూడు గంటల వరుకు, సర్కిల్ వన్ పరిధిలో 19,873 పెన్షన్ లకు గాను 18,068, సర్కిల్ 2 పరిధిలో 25,301 పెన్షన్ లకు గాను 22,891, సర్కిల్ 3 పరిధిలో 19,999 పెన్షన్ లకు గాను 17,813, మూడు సర్కిల్స్ పరిధిలో మొత్తం 65,173 పెన్షన్ లకు 58,772 పెన్షన్ల పంపిణీ చేశారని, అంటే దాదాపు 90% పెన్షన్ పంపిణీ చేశారని తెలిపారు.ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ ప్రభుదాస్, పి.ఓ (యూ సి డి) యం. విజయ లక్ష్మి, సిడిఓ జగదీశ్వరి ,తదితరులు పాల్గొన్నారు.

# వియంసి వద్ద ఘనంగా ఏఐటియుసి జండా ఆవిష్కరణ

### మేడే దినోత్సవ స్ఫూర్తిగా నాలుగు లేబర్ కోడ్ల రద్దుకై పోరాటం



**విజయవాడ పశ్చిమ మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద గల ఏఐటియుసి జండా నగర ఏఐటీయూసీ అధ్యక్షులు కేఆర్ ఆంజనేయులు మేడే దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఉదయం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టాలలో మార్పులు తీసుకువస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీర్మానం చేయగానే దేశంలో ఏ రాష్ట్రము ముందుకు రాకుండానే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం వాటి అమలకు ముందుకు రావడం దుర్మార్గమని అన్నారు. ఎన్నికల హామీలను గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం కార్మిక చట్టాలలో మార్పులకై ఆరాటపడటం కార్మిక ద్రోహమేనని విమర్శించారు. కార్మికుల శ్రమ శక్తిని పెట్టుబడిదారీ వర్గానికి దోచి పెట్టేందుకు ప్రయత్నించటం కూటమి ప్రభుత్వం మీద స్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నదని అన్నారు.అనంతరం యూనియన్ నగర ప్రధాన కార్యదర్శిబుద్దె రాజా మాట్లాడుతూ 140 సంవత్సరాల క్రితం కార్మికుల రక్తతర్పణతో సాధించుకున్న పనిగంటలను నేటి పాలకులు కాలరాసేందుకు ప్రయత్నించటం దుర్మార్గమని అన్నారు. కార్మిక హక్కులను కాల రాస్తే చరిత్ర హీనులుగా మిగిలిపోతారని విమర్శించారు. కార్మిక హక్కులను కాల రాస్తున్న ప్రభుత్వాల మీద కార్మిక వర్గం తిరగబడాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.కార్యక్రమానికి యూనియన్ అధ్యక్షులు ఎస్వీఎస్ చలం అధ్యక్షత వహించగా సహాయ కార్యదర్శి తుపాకుల ప్రతాప్, గౌరవాధ్యక్షులు జక్కి జేమ్స్, యూనియన్ నాయకులు వడ్డాది వెంకటేశ్వరరావు, దానియేలు, ప్రసాద్, శివ, వి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రమజీవులు అండ ఎర్ర జెండా ... జి.కోటేశ్వరరావు



**విజయవాడ పశ్చిమ మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే స్ఫూర్తితో కార్మిక ఐక్య ఉద్యమాల ద్వారా కార్మికుల హక్కుల పరిరక్షణకు ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైంది అని సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు పిలుపు నిచ్చారు. మేడే సందర్భంగా స్థానిక లెనిన్ భవన్ వద్ద సిపిఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు కొట్టు రమణరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలోముఖ్య అతిధిగా పాల్గొన్న సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు తొలుత పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు అనంతరం కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ కార్మికుల హక్కులపై దాడులు జరిగిన, పేదలకు అన్యాయం జరిగిన వారి కోసం నినదించి వారికి అండగా ఉండేది కేవలం ఎర్ర జెండా మాత్రమే అని అన్నారు. 140 సంవత్సరాల క్రితం చికాగో నగరంలో కార్మికుల శ్రమదోపిడీకి, బానిసత్వానికి, నిర్బంధ పని గంటల విధానానికి వ్యతిరేకంగా నినదించి 8 గంటల పని విధానాన్ని తీసుకు వచ్చేనందుకు అశువులు బాసిన కార్మికుల రక్తం నుండి పుట్టినదే ఈ ఎర్ర జెండా అండతో స్వతంత్రం రాకముందు స్వతంత్రం వచ్చిన తరువాత ఎంతో మంది త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను నేడు పెట్టుబడి దారి అనుకూల కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రద్దు చేసి కార్పొరేట్ల కనుసన్నలలో వారికీ అనుకూలంగా రూపొందించిన 4 లేబర్ కోడ్ లను అమలులోకి తీసుకోని రావడం ద్వారా కార్మికులను పెట్టుబడిదారులకు బానిసలుగా మార్చే ప్రయత్నాలను తిప్పి కొట్టాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ఆ దిశగా కార్మికులు జరిపే ప్రతి ఉద్యమానికి సిపిఐ గా తమ సంపూర్ణ మద్దతు సహాయ, శక్రాలు ఉంటాయని అయన అన్నారు. కేంద్రంలోని మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను సమర్ధిస్తూ 4 లేబర్ కోడ్ లకు అనుగుణంగా రాష్ట్రము లోని కూటమి ప్రభుత్వం పని గంటలను 8 నుండి 10 గంటలకు మారుస్తూ జి.ఓ విడుదల చేయడం పూర్తి కార్మిక వ్యతిరేక విధానమే అవుతుందని, ఇటువంటి కార్మిక వ్యతిరేక విధానాల పట్ల కార్మికులకు అవగాహనా కల్పించడం ద్వారా భవిష్యత్ ఉద్యమాన్ని మరింత బలపరుచుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఏఐటియుసి పతాకాన్ని నగర ఉపాధ్యక్షులు కొట్టు రమణారావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వర్గ సభ్యులు బుట్టి రాయప్ప, తాడి పైడయ్య, పంచదారుల దుర్గమ్మ, సీనియర్ నాయకులు కొరగంజి దుర్గమ్మ, మోకా దుర్గారావు, రాచాకుల శ్రీనివాసరావు, చొప్ప శ్రీరామచంద్రమూర్తి, సిహెచ్ మారుతీ రావు, బండ్ల నరసింహరాజు, తదితరులు పాల్గొన్నారు.

# 50 వ,డివిజనులో ఘనంగా మే డే ఉత్సవాలు



**విజయవాడ పశ్చిమ మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, విజయవాడ గొల్లపాలెం గట్టు మహంతిపురం 50వ డివిజన్ లో 140వ 'మే' దినోత్సవం కార్మిక విజ్ఞాన సమితి, సుంకర భాస్కరరావు గాడి మాణిక్యాలరావు యువజన బృందం దగ్గర జెండా ఎగురవేసి నగర కార్యదర్శివర్గ సభ్యులు తాడి పైడియ్య, 50వ డివిజన్ కార్యదర్శి మోకా దుర్గారావు మాట్లాడుతూ, ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా కార్మికులంతా మే దినోత్సవాన్ని పండుగగా జరుపుకుంటున్నారు. కార్మికులు అనేక పోరాటాలు చేసి కార్మిక చట్టాలను అలాగే 8 గంటల పని దినాన్ని సాధించుకున్నారు. కానీ ఈ నాడు ఈ దేశాన్ని పరిపాలిస్తున్న బి.జె.పి ప్రభుత్వం అనేక నల్ల చట్టాలను తీసుకొచ్చి కార్మికులు సాధించుకున్న చట్టాలను కాళరాస్తుంది. ఈ నాడు ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు, కర్షకులు, రైతులు, ఉద్యోగులు అందరూ ఆలోచించవలసిన సమయం ఆసన్నమైంది. ఈ దేశంలో బి.జె.పి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుంది. అంబేద్కర్ రాసిన మన దేశ రాజ్యాంగాన్ని మార్చాలని అనేక ప్రయత్నాలు చేస్తుంది దానిలో భాగంగా మతం పేరుతో ఈ దేశాన్ని విభజించి పాలించాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. కావున దేశ ప్రజలందరూ ఈ మతోన్మాద బి.జె.పి ను తరిమికొట్టాల్సిన అవసరం ఉంది. ఈ దేశానికి స్వాతంత్రం కోసం పోరాడిన పార్టీలు ఏమైనా ఉన్నాయంటే అవి కమ్యూనిస్టు, కాంగ్రెస్ మాత్రమే. ఇప్పటికైనా ఈ దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించేలాగా ప్రజలు, కార్మికులు, కర్షకులు అందరూ సిపిఐ చేస్తున్న పోరాటాల్లో భాగస్వాములవ్వాలని ఈ దేశాన్ని విచ్ఛిన్నం కాకుండా పార్లమెంటుకు మరియు అసెంబ్లీకు మన దేశం కోసం పోరాడిన పార్టీలను పంపాల్సిన అవసరం ఉంది అని ఈ 'మే' డే సందర్భంగా ప్రజానికాన్ని కోరడమైనది. ఈ కార్యక్రమం అనంతరం ప్రజలకు ఐస్ లు పంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో గాడి రాము, పిట్ట అప్పారావు, బల్లా నరసింహారావు, కాగితాల కనకారావు, టంగుటూరి ధనుంజయ్ కుమార్, పీతా షేకర్, రావాడ దేవుడమ్మ, బోళ్ళ వాసు, బోరా రాము, చెక్క తిలక్ వర్మ, చెక్క శ్రీనివాసరావు, పీతా కోటేశ్వరరావు, మెత్తింటి గోపికృష్ణ, చేపూరి నాగేశ్వరరావు, నూనె కొండలరావు, పోలాసి వెంకటేశ్వరావు, జి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

### పేద విద్యార్థుల విజయోత్సవం ఘనంగా నిర్వహించిన

# న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్




**విజయవాడ పశ్చిమ మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ కార్యాలయంలో పదవ తరగతి పేద విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా విజయోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెస్ట్ జోన్ ఏసీపీ దుర్గారావు హాజరయ్యారు. అలాగే అతిథిగా ప్రముఖ వ్యాపారవేత గొల్లపూడి శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అతిథులు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శాలువాలు కప్పి, స్వీట్లు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ పేద విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్నదని ప్రశంసించారు.గతంలో కూడా సంస్థ ఆధ్వర్యంలో చదివిన ఇంటర్ విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావడం సంస్థ కృషికి నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. సంస్థ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, విద్యార్థుల నుండి ఎటువంటి ఫీజులు తీసుకోకుండా ఉచితంగా విద్యా సేవలు అందించడం అభినందనీయమని తెలిపారు. విద్యార్థులకు ధైర్యం, లక్ష్యసాధనపై సంకల్పం పెంపొందిస్తూ నిరంతర సాధన ద్వారా మంచి ఫలితాలు సాధించేందుకు మార్గదర్శనం చేస్తున్నారని చెప్పారు.ఇకపోతే, సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిన్న గ్రంథాలయం ద్వారా అర్హత పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందుబాటులో ఉంచడం విశేషంగా నిలిచింది.సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి సాయి వినయ్ కుమార్ సేవా భావంతో నిరంతరం కృషి చేస్తున్నారని, ఆయనకు తోడుగా పొట్టి శ్రీరాములు కాలేజీ మొదటి సంవత్సరం విద్యార్థి గౌతమ్ మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులను ఉచితంగా బోధిస్తూ సంస్థకు అండగా నిలుస్తున్నాడని అభినందించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని, మరెంతో మంది విద్యార్థులు విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. సంస్థ సభ్యులు, విద్యార్థులు, దాతలకు శుభాకాంక్షలు తెలిపారు.

# భార్యాభర్తల వివాదం విషాదాంతం...

### డీజిల్ పోసుకొని మహిళ ఆత్మహత్యాయత్నం



**మచిలీపట్నం మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భార్యాభర్తల మధ్య చిన్నచిన్న వివాదాలు సహజమే అయినా, అవి శృతిమించితే తీవ్ర పరిణామాలకు దారి తీస్తాయని మరోసారి నిరూపించిన విషాద ఘటన కృష్ణాజిల్లాలో చోటుచేసుకుంది. కుటుంబంలో పరస్పర అవగాహన లేకపోతే ఎలాంటి ప్రమాదాలు జరుగుతాయో ఈ సంఘటన స్పష్టంగా చూపించింది. ముదినేపల్లి మండలం మణుకూరు గ్రామానికి చెందిన దంపతులు మమత, వెంకన్న మధ్య ఇటీవల చిన్నపాటి వివాదం నెలకొంది. భర్త వెంకన్న తన తల్లిదండ్రులను కలవడంపై మమతకు కోపం రావడంతో ఇరువురి మధ్య మాటామాటా పెరిగింది. ఆగ్రహానికి లోనైన మమత తీవ్ర నిర్ణయం తీసుకొని, ఒంటిపై డీజిల్ పోసుకొని నిప్పంటించుకుంది.అత్యంత ప్రమాదకర స్థితిలో ఉన్న మమతను కుటుంబ సభ్యులు వెంటనే మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు తీవ్రమైన కాలిన గాయాలు ఉండటంతో పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బాధితురాలి పరిస్థితి విషమంగా ఉండటంతో, మేజిస్ట్రేట్ ఆమె మరణ వాంగ్మూలాన్ని రికార్డు చేశారు. ఈ ఘటన నేపథ్యంలో కుటుంబ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని, భావోద్వేగాలకు లోనై తీవ్ర నిర్ణయాలు తీసుకోవద్దని కుటుంబ కౌన్సిలర్స్ సూచిస్తున్నారు. చిన్నపాటి విభేదాలు పెద్ద విషాదాలకు దారి తీసే ముందు పరస్పరం అర్థం చేసుకోవడం, పెద్దల సలహాలు తీసుకోవడం అవసరమని చెబుతున్నారు.

## ఐశ్వర్య ప్రదాయిని శ్రీలక్ష్మి అమ్మవారు




**చెరుకుపల్లి మండలం మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆరుంబాక గ్రామంలో శ్రీరామాలయంలో జరుగుతున్న ధార్మిక కార్యక్రమాలు శుక్రవారం తో ముగిశాయి. శుక్రవారం సామూహిక లక్ష్మి వ్రతాలు జరిగాయి. మహిళల చే సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిటిడి ధార్మిక సేవా సభ్యులు పొన్నపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సకల ఐశ్వర్య ప్రదాయిని వరలక్ష్మి అమ్మవారిని పూజించటం వల్ల సువాసినిలు సౌభాగ్యవంతులుగా అవుతారని ఆర్థిక బాధలు తొలగి సకల సంపదలు కలుగుతాయని కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి సంపూర్ణ ఆశీస్సులు కలుగుతాయని తెలియజేశారు. టిటిడి ఉపన్యాసకులు మరదాప కోటేశ్వరరావు ఆధ్యాత్మిక ఉపన్యాసం సంకీర్తనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు నూకల మల్లికార్జునరావు దేగల వెంకటసుబ్బమ్మ, వెంకట కుమారి, వెంకటరమణ, కొత్రా విజయలక్ష్మ పిట్టు రజనీకుమారి పోల రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.

### చర్చి సెంటర్ వద్ద ఘనంగా ఏఐటియుసి జండా ఆవిష్కరణ




**విజయవాడ పశ్చిమ మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గట్టు వెనుక, చర్చి సెంటర్ వద్ద గల విజయ దుర్గ భవాని ఆటో స్టాండ్ ముందు ఏఐటియుసి జండా నగర ఏఐటీయూసీ అధ్యక్షులు కేఆర్ ఆంజనేయులు మేడే దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఉదయం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిల్డింగ్ వర్కర్స్ సంక్షేమ బోర్డు మాదిరి ఆటో కార్మికులకు కూడా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆటో కార్మికులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలలో మార్పులు తీసుకువస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీర్మానం చేయగానే దేశంలో ఏ రాష్ట్రము ముందుకు రాకుండానే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం వాటి అమలకు ముందుకు రావడం దుర్మార్గమని అన్నారు. అనంతరం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా, ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులు మాగం ఆత్మరాము మాట్లాడుతూ కార్మిక హక్కులను కాల రాస్తే చరిత్ర హీనులుగా మిగిలిపోతారని విమర్శించారు. కార్మిక హక్కులను కాల రాస్తున్న ప్రభుత్వాల మీద కార్మిక వర్గం తిరగబడాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఎం సిద్దయ్య, బి.సురేష్ ,తిరపతిరెడ్డి,.కే కోటిరెడ్డి,ఆర్ లింగారెడ్డి,పి కొండయ్య, యం రాజు ,తధితరలు పాల్గోన్నారు.

### ఫెవికాల్ ఛాంపియన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వేసవికి చల్లగా కార్పెంటర్స్ కి అండగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం




**విజయవాడ పశ్చిమ మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మేడే సందర్భంగా ఫెవికాల్ కంపెనీ ఫెవికాల్ ఛాంపియన్స్ క్లబ్ ఆర్గనైజర్ వాసు చంద్ర ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం భవానిపురం ఆర్ఆర్ వుడ్ వర్క్స్ దగ్గర జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ స్టేట్ కార్పెంటర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తాటికొండ రంగబాబు ఎన్టీఆర్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పెంట సాయికిరణ్ విచ్చేశారు.ఈ సందర్భంగా తాటికొండ రంగబాబు మాట్లాడుతూ కార్మికులందరూ ఎప్పుడు ఐక్యమత్యంతో మెలగాలని అందరూ ఏకతాటిపై రావాలని అలాగే మేడే సందర్భంగా కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కార్యదర్శి సోమేశ్వరరావు పశ్చిమ నియోజకవర్గం అసోసియేషన్ అధ్యక్షులు గన్నవరపు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి లక్కోజు మోహన రావు, శివప్రసాద్ చారి, సతీష్, రాంబాబు, భాస్కర్, సత్యనారాయణ , సూరిబాబు, తదితరులు సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

### శోభాయాత్ర బైక్ ర్యాలీకి సహకారాన్ని అందించండి

### నగర సీ పి ని కలిసిన వి హెచ్ పి ప్రతినిధులు



**విజయవాడ పశ్చిమ మే 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దల్ ఆధ్వర్యంలో గత 11 సంవత్సరాలుగా జరుగుతున్న హనుమాన్ శోభాయాత్ర బైక్ ర్యాలీ మే 12 న జరగనున్న సందర్భంగా హిందూసమాజం వేలాదిగా తరలి వచ్చి స్వచ్ఛందంగా పాల్గొనే ఈ కార్యక్రమానికి పోలీస్ సిబ్బంది వారు సహకరించాలని గౌరవ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ని ఈ రోజు ఉదయం వి హెచ్ పి విజయవాడ మహానగర్ అధ్యక్షులు సాన శ్రీనివాస్,కార్యదర్శి పొట్టి శ్రీహరి మరియు సహ కార్యదర్శి కొంపెల్లి శ్రీనివాస్ కలిసి వినతిపత్రం ఇచ్చి వారిని కూడా ఆహ్వానించటం జరిగింది.

## 8 గంటల పని దినం మార్పుపై అసెంబ్లీలో శాసనసభ్యులు ప్రస్తావించాలి-దోనేపూడి డిమాండ్



**జగ్గయ్యపేట మే 1 (వార్తప్రభ )** కార్మికుల రుధిర రక్తంతో ఎగిరిన రుమాలే ఎర్రజెండా అని ఎన్టీఆర్ జిల్లా సిపిఐ కార్యదర్శి దోనేపూడి శంకర్ అన్నారు. మేడే కార్మిక దినోత్సవా న్ని పురస్కరించుకుని భీమవరం మరియు జగ్గయ్యపేటలో మే డే సందర్భంగా భారీ స్థాయిలో ర్యాలీ నిర్వహించి ఎర్ర జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా మే డే సందర్భంగా కార్మిక మిత్రులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినం కోసం వేలాది మంది తమ రక్తాలను చిందించి సాధించుకున్న రక్త చరిత్ర మేడే అని అన్నారు. అటువంటి హక్కును నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. 29 చట్టాలను మార్పు చేసి దశాబ్దాల కాలం పాటు పోరాటం చేసి ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్న కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తూ భారతదేశంలో ఉన్న కార్మికులకు పరిశ్రమల వారు 12 గంటలు పని వారికి నరేంద్ర మోడీ ప్రభుత్వం వత్తాసు పలుకుతుందని, తెలుగుదేశం పార్టీ అయినా వైసీపీ పార్టీ అయినా సరే నరేంద్ర మోడీకి చెక్కభజన చేస్తున్నారు తప్ప ఎదురు తిరగడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. డబుల్ ఇంజన్ సర్కారు డబల్ ఇంజన్ సర్కారు అని డప్పు కొట్టుకుంటున్న ప్రభుత్వం నేడు పెట్రోలు డీజిల్ అందించడంలో విఫలమైందని విమర్శించారు. గ్యాస్ ధరలను ఆకాశానికి పెంచి సామాన్య మధ్యతరగతి పేదవాడి నడ్డి విరగగొడుతున్నారని అదేవిధంగా రాజకీయ పార్టీలను తెలుగుదేశం పార్టీ కానివ్వండి వైసిపి కానివ్వండి మేడే పండుగను జరుపుకునే అర్హత వారికి లేదని ఆయన అన్నారు నిజంగా ప్రభుత్వానికి శ్రామికుల పట్ల ప్రేమ అభిమానం ఉన్నట్లయితే ఈ కార్యక్రమంలో పాల్గొన్న జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) ఈ సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని వెళ్లి అసెంబ్లీలో కార్మికుల తరఫున గళాన్ని విప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమ బోర్డు కు పెద్ద ఎత్తున నిధులను తరలించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అనే కార్ల్ మార్క్స్ నినాదాన్ని ఆదర్శంగా తీసుకోవాలని భవిష్యత్తులో కార్మికుల తరఫున ఎటువంటి కార్యక్రమానికైనా కార్మికులు భారీ ఎత్తున సన్నద్ధమై ఉండాలని, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని ఆయన నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొని కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి పి ఐ,ఎ ఐ టి యు సి నాయకులు ఆంబోజి శివాజి,పోతుపాక వెంకటేశ్వర్లు, భోగ్యం నాగులు, మాశెట్టి రమేష్ బాబు, మహమ్మద్ అసదుల్లా, షేక్ అబ్దుల్ కరీం, ముజీబ్, మెటికల శ్రీనివాసరావు, కరిసే మధు,షేక్ జాని,నీలకంఠం శివ ప్రసాద్, కర్ల జోజి,వీర్ల శ్రీను, షేక్ ఖాజా పలు కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా పండుగలా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**- ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**



**జగ్గయ్యపేట మే 1 (వార్తప్రభ )** రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతోందని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తెలిపారు. ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో ఎల్లప్పుడూ ముందుండి, ప్రతి అర్హుడికి సమయానికి సహాయం అందేలా కృషి చేస్తోందన్నారు. శుక్రవారం ఉదయం 7 గంటలకు జగ్గయ్యపేట పట్టణంలోని 14వ మరియు 18వ వార్డుల పరిధిలోని మార్కెట్ ప్రాంతంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్లు అందజేసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని పారదర్శకంగా పింఛన్ల పంపిణీ చేస్తోందని, ఎవరికీ ఇబ్బంది లేకుండా ఇంటి వద్దకే సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. పింఛన్ పొందిన లబ్ధిదారులు ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

### డయాలసిస్ బాధితులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ పింఛన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట మే 1 (వార్తప్రభ )** పట్టణంలోని మార్కండేయ బజార్ ప్రాంతానికి చెందిన నక్కా ఆంజనేయులు కి రూ.10,000 డయాలసిస్ పేషెంట్ పింఛన్‌ను శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) జగ్గయ్యపేట పట్టణ పీఎస్సీ వద్ద స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూకూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా పింఛన్లు ప్రతి నెలా సమయానికి, పారదర్శకంగా అందుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా డయాలసిస్ వంటి తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ప్రభుత్వం పెంచిన పింఛన్ వారి కుటుంబాలకు గొప్ప ఆర్థిక భరోసా కల్పిస్తోందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల ఫలాలు చేరేలా కట్టుబడి పనిచేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## కృతజ్ఞత గొప్పది

మూర్ఖులతో వాదన
చివరికగును వేదన
ఉండాలోయ్! దూరము
లేకుంటే క్షామము
విశ్వాసఘాతుకులు
కడు ప్రమాదకారులు
కనిపెట్టి ఉండాలి
దూరంగా ఉంచాలి
పనికిరాని వ్యక్తులు
అతి ప్రమాద ఘంటికలు
జాగ్రత్త వహించాలి
ఆదిలో త్రుంచాలి
కృతఘ్నత చూపితే
అత్యంత దారుణము



కృతజ్ఞత చాటితే
కలుగజేయు గౌరవము

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# ఘనంగా నందం వసంత 5 వ వర్ధంతి..





**మచిలీపట్నం మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సీనియర్ పాత్రికేయుడు, నవలా రచయిత నందం రామారావు ప్రథమ కుమార్తె నందం వసంత వర్ధంతిని శుక్రవారం ఆర్సిఎం వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా సేవలందించిన నందం వసంత 2021 మే 1న కరోనా మహమ్మారి కారణంగా కన్నుమూశారు. ఆమె సేవలు, వ్యక్తిత్వాన్ని స్మరించుకుంటూ కుటుంబ సభ్యులు ప్రతి సంవత్సరం వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం నిర్వహించి, అవసరమైన నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. వసంత జీవితం సేవా భావానికి నిదర్శనమని, ఆమె చూపిన మార్గంలోనే ముందుకు సాగుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు వసంతకు నివాళులర్పిస్తూ, ఆమె మానవతా విలువలను కొనియాడారు. సమాజానికి సేవ చేయడం ద్వారా ఆమె స్మృతిని నిలబెట్టుకోవడం గొప్ప విషయం అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు సాక్షి స్టాఫ్ రిపోర్టర్ అంబటి శేషుబాబు, రాజ్ న్యూస్ జిల్లా బ్యూరో కంచర్ల కృష్ణ ప్రసాద్, బి ఆర్ కె స్టాఫ్ రిపోర్టర్ లాజరు, వార్తా ప్రభ సబ్ ఎడిటర్ బత్తుల రామకృష్ణ, అమరావతి దినపత్రిక రిపోర్టర్ బట్ట శంకర్, ఇండియన్ పవర్ లీలా ప్రసాద్, సూర్య దినపత్రిక జిల్లా బ్యూరోలు జయకర్ బాబు, శ్రీహరి, స్కై లైన్ రిపోర్టర్ శ్యామ్, ఆంధ్రప్రభ సొంటి మురళి కృష్ణ, వక్కలంక రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ ను అంచనా వేయడం అవసరం.

**- ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ విజయభాస్కరరావు - కెయూ లో సాఫల్య దినోత్సవం**
**- విద్యార్థులకు నియామక పత్రాలు - తల్లి, తండ్రుల మోములో ఆనందభాష్పాలు.**



**మచిలీపట్నం మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా విశ్వవిద్యాలయం లో అచ్చీవర్స్ డే కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ప్రాంగణ ఎంపికల్లో అర్హత సాధించిన ఇంజనీరింగ్, ఫార్మసీ చివరి సెమిస్టర్ పూర్తి చేసుకుంటున్న విద్యార్థులకు వారి తల్లి తండ్రుల చేతుల మీదుగా శుక్రవారం సాఫల్య దినోత్సవ కార్యక్రమంలో నియామక పత్రాలు అందచేశారు. కృష్ణా యూనివర్సిటీలో ఇంజనీరింగ్, ఫార్మసీ విద్యార్థులు 100% ఉద్యోగ అవకాశాలు సాధించిన క్రమంలో విద్యార్థులను వాళ్ళ తల్లిదండ్రులను విశ్వవిద్యాలయ ప్రాంగణానికి ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఆచార్య ఎస్ విజయభాస్కరరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్ ను అంచనా వేస్తూ తమ నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలన్నారు. డిగ్రీ సంపాదించి బయటకు వెళ్లడం ప్రతి విద్యార్థికి పరిపాటేనని కానీ ఏదైనా ఒక ఉద్యోగ అవకాశం తో బయటకు వెళితే తమ కుటుంబానికి వెన్నుదన్నుగా నిలిచిన వారవుతారని, ఇప్పుడున్న పరిస్థితుల్లో ఉద్యోగం లేకుండా బయటకు వెళితే ఎదుర్కొనే కష్టాలను సవివరంగా వివరించారు. మరో అతిథిగా విచ్చేసిన బెల్ కంపెనీ డిప్యూటీ జనరల్ మేనేజర్ బి వి. నాగరాజు మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితులకు తను ఉద్యోగం సాధించిన నాటి పరిస్థితులను బేరీజు వేసి నేటి పరిస్థితుల్లో ఉద్యోగ అవకాశం యొక్క ఆవశ్యకతను విద్యార్థుల మనసులో నాటుకునేలా విశ్లేషించారు. ఉపకులపతి ఆచార్య కె రాంజీ మాట్లాడుతూ విద్యార్థులకు డిగ్రీ కన్నా ముఖ్యం సాంకేతిక పరిజ్ఞానశీతో కూడిన భావ వ్యక్తీకరణ అని, కాబట్టి ఆ విషయాలను దృష్టిలో పెట్టుకుని కొన్ని వారాలపాటు ఇంజనీరింగ్ , ఫార్మసీ ఆఖరి సంవత్సరం విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కొరకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, దాని ఫలితంగానే నూరు శాతం ఉద్యోగ అవకాశాలు సాధించడానికి మార్గం సుగమం అయిందని చెప్పారు.. వర్సిటీ ఉపాధి, ఉద్యోగ అవకాశాల డైరెక్టర్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య వైకె సుందర కృష్ణ మాట్లాడుతూ సి ఎస్ ఈ విభాగం లో మొత్తం134 మందికి, ఈసీఈ లో 57 మందికి, ఫార్మసీ నుండి 105 మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభించడం, అదే సమయంలో ఈ విద్యార్థులంతా వాళ్ళ తల్లిదండ్రులను ఈ కార్యక్రమానికి తీసుకొచ్చి వాళ్ల చేతుల మీదగా ఈ ఆఫర్ లెటర్స్ అందుకోవడం మిక్కిలి సంతోషంగా ఉందని చెప్పారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష మాట్లాడుతూ ఈ సంవత్సరమే కాకుండా ప్రతి సంవత్సరం 100% ఉద్యోగ అవకాశాలు వచ్చేలా మా వంతు ప్రయత్నం చేసి వర్సిటీని పేరొందిన యూనివర్సిటీల సరసన చేరేవరకు కృషి చేస్తామన్నారు. విశ్వవిద్యాలయం నుండి చదువు పూర్తి చేసిన వెంటనే ఉద్యోగం సాధించి బయటకు వస్తున్న విద్యార్థుల తల్లి తండ్రుల మోములో ఆనందభాష్పాలు స్పష్టంగా కనిపించాయి. ఈ కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రాంబాబు, వర్సిటీలోని ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలల ట్రైనింగ్, ప్లేస్మెంట్ ఇన్చార్జులు కే జీ వెంకటకృష్ణ, డా. అలీమీర్జా, డా. హనుమంతరావు, బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

### నెల్లూరు చరిత్రలో... అపూర్వ ఘట్టంగా...అంగరంగ వైభవంగా

# తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహిస్తాం...

● తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత మొట్టమొదటిసారి మహానాడు వేదికగా నెల్లూరును నిర్ణయించడం పార్టీ కార్యకర్తల అదృష్టం... ● రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ● మహానాడు నిర్వహణ కోసం మంత్రి పొంగూరు నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ రవిచంద్ర, పలువురు ఎమ్మెల్యేలతో కలిసి స్థలాలు పరిశీలించిన మంత్రి ఆనం ● తుది వేదికను పార్టీ అధిష్టానం ఖరారు చేస్తుంది : ఆనం





**నెల్లూరు మే 01 (వార్తాప్రభ)** నెల్లూరు జిల్లా చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయేలా తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక కార్యక్రమమైన మహానాడు నిర్వహణకు సంబంధించి నెల్లూరు జిల్లాలో విస్తృత స్థలాల పరిశీలన కొనసాగుతోంది. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి నేతృత్వంలో పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కాకర్ల సురేష్ కృష్ణారెడ్డి రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ తదితరులు కలిసి కోవూరు జాతీయ రహదారి సమీపంలోని రేగడి చెలిక వద్ద ఉన్న సుమారు 110 ఎకరాల ఏపిఐఐసి స్థలాలను అలాగే రాజుపాలెం సమీపంలోని ఇఫ్కో కిసాన్ సెజ్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఇదే సమయంలో నెల్లూరు రూరల్ పరిధిలో జాతీయ రహదారి పక్కన సాక్షి కార్యాలయం సమీప ప్రాంతాలను మంత్రి ఆనంతో కలిసి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కేంద్ర కమిటీ ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లాలో మహానాడు నిర్వహణకు అనువైన స్థలాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. రాజుపాలెం సమీపంలోని ఇఫ్కో కిసాన్ సెజ్ బొడ్డువారిపాలెం వద్ద ఉన్న విస్తీర్ణ స్థలాలతో పాటు నెల్లూరు రూరల్ ప్రాంతాల్లో కూడా పరిశీలన కొనసాగుతుందని చెప్పారు. పరిశీలన అనంతరం అన్ని వివరాలను పార్టీ కేంద్రానికి నివేదిస్తామని కేంద్ర పార్టీ బృందం మరోసారి పరిశీలించి అన్ని అంశాలకు అనువైన స్థలాన్ని తుది నిర్ణయంగా ఖరారు చేస్తుందని వివరించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత తొలిసారిగా నెల్లూరు జిల్లాలో మహానాడు నిర్వహించాలని పార్టీ అధిష్టానం నిర్ణయించడం జిల్లా పార్టీ నేతలు, కార్యకర్తల అదృష్టంగా భావిస్తున్నామని మంత్రి ఆనం పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా ప్రతి కార్యకర్త గర్వపడేలా మహానాడును అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. పార్టీ ఆదేశాల మేరకు మే 27, 28, 29 తేదీల్లో మహానాడు నిర్వహణకు సన్నాహాలు జరుగుతున్నాయని ముఖ్యంగా మే 28న నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా లక్షలాది మంది కార్యకర్తల సమక్షంలో మహానాడు నిర్వహించేందుకు పార్టీ సిద్ధమవుతోందని తెలిపారు. ఐదు లక్షల మందికి పైగా కార్యకర్తలు నాయకులు పాల్గొనే ఈ మహానాడును పసుపు పండుగలా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. లక్షలాది మందికి సరిపడేలా భారీ బహిరంగ సభ వేదిక వేలాది వాహనాలకు పార్కింగ్ సౌకర్యం మూడు రోజులపాటు కార్యకర్తలకు రుచికరమైన భోజన వసతి అతిథులకు తగిన నివాస ఏర్పాట్లు వంటి అన్ని అంశాల్లో ఎక్కడా లోటు లేకుండా సమగ్ర ప్రణాళికతో మహానాడును నిర్వహిస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.

# వై వి సుబ్బారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బివిఆర్ మోహన్ రావు.



**కూకట్ పల్లి, మే 1(వార్తప్రభ):**రాజ్యసభ సభ్యులు,తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి జన్మదిన సందర్భంగా జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి కేక్ కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్సిపి స్టేట్ జాయింట్ సెక్రెటరీ బివిఆర్ మోహన్ రావు. ఈ సందర్భంగా మోహన్ రావు మాట్లాడుతూ భగవంతుని దీవెనలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ రాజు యాదవ్,వీరేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మే డే వేడుకలు

**ఐఎన్‌టియుసి జెండాను ఆవిష్కరించిన కె.యం.ప్రతాప్**



**కూకట్‌పల్లి, మే 1, (వార్తాప్రభ)** : ప్రపంచ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా ఐడీపీ కూకట్‌పల్లిలోని అల్ మెలో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఐఎన్‌టియుసి జెండాను కార్మిక యూనియన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కె.యం.ప్రతాప్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం, వారి సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు యం.శ్రీనివాసరెడ్డి, ఎస్.రామచందర్, యం.శాంతారావు, కె.మల్లికార్జున్, టిఆర్.జయన్న, యం.సురేష్, కృష్ణ, రాజు, కుమార్, చిన్నపరెడ్డి, యాదగిరి గౌడ్, వి.ఆర్.ఎస్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన



**శేరిలింగంపల్లి,మే 1 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధిలోని మదీనాగూడ త్రివేణి హై స్కూల్ విద్యార్థులు సీఆర్ఓ సాయి నరసింహరావు ఆధ్వర్యంలో మసీద్ బండలోని రవి కుమార్ యాదవ్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మనస్విని (585), హర్షిత (585),పూజిత (584), ఆదిత్య సాయి (583)తో పాటు 17 మంది విద్యార్థులు 550కు పైగా మార్కులు సాధించారు. ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి మరియు శేరిలింగంపల్లి అసెంబ్లీ మాజీ అభ్యర్థి రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో మెరుగైన విజయం సాధించాలంటే విషయపరిజ్ఞానం కీలకమని, ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. త్రివేణి స్కూల్ యాజమాన్యం డా. వీరేంద్ర చౌదరి కృషి వల్ల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని,ఈ ఫలితాలు వారి నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్ఓ సాయి నరసింహారావు,ప్రిన్సిపల్ లక్ష్మీ ప్రసన్న, హాస్టల్ ప్రిన్సిపాల్ జగదీశ్వర్ రావు, ఏసీఆర్ఓ నరేష్, నాగరాజు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజల దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు



**జగ్గయ్యపేట మే 1 (వార్తప్రభ )** కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం దూరదృష్టి నాయకత్వంలో బ్యాంక్ రైతు సేవలలోనే కాకుండా సామాజిక సేవలలో కూడా ముందంజలో నిలుస్తూ సమాజానికి ఆదర్శంగా మారుతోంది. రైతుల ఆర్థిక అభివృద్ధి, గ్రామీణ ప్రగతి మరియు ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్న కేడీసీసీ బ్యాంక్, తన ఉత్తమ పనితీరుతో ఐఎస్ఓ సర్టిఫికెట్‌ను సాధించడం ద్వారా తన ప్రతిష్టను మరింతగా పెంచుకుంది. ఈ క్రమంలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, ప్రజలకు ఉపశమనం కలిగించే ఉద్దేశంతో నేడు చిల్లకల్లు మేజర్ పంచాయతీ పరిధిలో అత్యంత రద్దీగా ఉండే నాలుగు రోడ్ల కూడలి అండర్‌పాస్ వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ఘనంగా ప్రారంభించారు. రోజువారీగా భారీగా రాకపోకలు జరిగే ఈ ప్రాంతంలో కార్మికులు, రైతులు, ప్రయాణికులు మరియు స్థానిక ప్రజలు తీవ్ర ఎండలో ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ఈ చలివేంద్రం వారికి ఎంతో ఉపయుక్తంగా నిలవనుంది. ఈ కార్యక్రమాన్ని కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం , శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) , మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెల సీతమ్మ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కె డి సి సి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం మాట్లాడుతూ కేడీసీసీ బ్యాంక్ కేవలం బ్యాంకింగ్ సేవలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతను నెరవేర్చడంలో కూడా ముందుంటూ ప్రజల మనసులను గెలుచుకుంటోందని . ఇది రైతు బంధువు, గ్రామీణాభివృద్ధికి అండగా నిలిచే శక్తి. రైతుల అభివృద్ధి, వారి ఆర్థిక స్వావలంబన కోసం మా బ్యాంక్ నిరంతరం కృషి చేస్తోందని అదే సమయంలో సమాజం పట్ల మన బాధ్యతను గుర్తుంచుకుని సామాజిక సేవలను కూడా విస్తరిస్తున్నాం అని దానిలో భాగంగానే చిల్లకల్లు వంటి రద్దీ ప్రదేశంలో, వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజల దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది జరిగింది అని ఇది వేసవి తాపం తీరే వరకు ఇది కొనసాగిస్తామని భవిష్యత్తులో ఉమ్మడి జిల్లాలో మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం చేపడుతున్న కార్యక్రమాలు రైతులకు మాత్రమే కాకుండా సామాన్య ప్రజల జీవితాల్లో కూడా మార్పు తీసుకువస్తున్నాయి. ఈ సేవా దృక్పథం నిజంగా అభినందనీయం. వేసవి కాలంలో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను తగ్గించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరం. ప్రజల ఆరోగ్యం, సౌకర్యం మా ప్రాధాన్యత. ఎప్పటికీ ప్రజల పక్షాన నిలబడి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం నా బాధ్యతగా భావిస్తున్నాను అన్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెల సీతమ్మ మాట్లాడుతూ కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మరియు చైర్మన్ నెట్టెం రఘురాం చేపట్టిన ఈ సేవ కార్యక్రమం నిజంగా అభినందనీయం అనివేసవి తీవ్రతలో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను అర్థం చేసుకుని, వారి దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో సమయోచితమైన నిర్ణయం కాబట్టి భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించి, ఎక్కువ మందికి చేరువ చేయాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

# 50 వారాలు...1265 సమస్యలు...921 పరిష్కారాలు

## ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్న సానా సతీష్ బాబు ప్రజాదర్బార్



**కాకినాడ,మే 1 (వార్తాప్రభ) :** సమస్యల పరిష్కారానికి నమ్మకమైన వేదికగా నిలిచిన రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఆధ్వర్యంలోని ప్రజా దర్బార్ కార్యక్రమం ఈరోజుతో 50వ వారాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుంది. గత 50 వారాలుగా నిరంతరంగా కొనసాగుతున్న ఈ కార్యక్రమం ప్రజలకు నేరుగా చేరువై, సమస్యల పరిష్కారంలో ఒక విశ్వసనీయ వ్యవస్థగా నిలిచింది. ఈ కాలంలో సుమారు 1,265 ఫిర్యాదులు స్వీకరించగా, 921కి పైగా సమస్యలను పరిష్కారం దిశగా తీసుకెళ్లడం ఈ కార్యక్రమం ప్రభావాన్ని స్పష్టంగా చూపిస్తోంది. సీఎం రిలీఫ్ ఫండ్ సహాయం నుంచి ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, ఉపాధి అవకాశాలు, పెన్షన్లు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు వరకు --- ప్రజల జీవనానికి సంబంధించిన కీలక సమస్యలు ప్రజా దర్బార్ ద్వారా పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నాయి. ప్రతి అర్జీపై స్పందన, ఫాలోఅప్, పరిష్కారం --- ఇదే ఈ కార్యక్రమం ప్రత్యేకత. అయితే, సివిల్ వివాదాలు, వ్యక్తిగత ఆర్థిక వ్యవహారాలు, కోర్టు పరిధిలో ఉన్న లిటిగేషన్ అంశాలను ఈ ప్రజా దర్బార్ పరిధిలోకి తీసుకోవడం లేదు. అదే సమయంలో ఉపాధి అవకాశాల కోసం వచ్చిన వినతులపై సాధ్యమైనంత వరకు మార్గదర్శకత్వం అందిస్తూ, యువతకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాల ద్వారా నైపుణ్యాభివృద్ధి కల్పించడం కూడా ఈ కార్యక్రమం భాగంగా కొనసాగుతోంది. సానా సతీష్ బాబు స్వయంగా ఈ కార్యక్రమాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రతి సమస్యపై సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. కార్యాలయం ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, తాను, తన బృందం ప్రజలకు 24 గంటలూ చేరువగా ఉండాలని ఆయన స్పష్టంగా సూచించారు.

**50వ వారం ప్రత్యేకత:** మెప్మా రిసోర్స్ పర్సన్లు జీతాల పెంపు కోసం వినతి పత్రం సమర్పించగా, జగన్నాథపురం ప్రాంతానికి చెందిన ఓ మహిళకు కృత్రిమ కాలు అవసరమని తెలియగానే దివ్యాంగ సంక్షేమ అధికారి, ఉమా మనోవికాస కేంద్రం వారితో మాట్లాడి తక్షణ సహాయం అందించడం జరిగింది --- ఇది ప్రజా దర్బార్ మానవీయతకు నిదర్శనం. ఈ సందర్భంగా కార్యాలయ బృందం ప్రజా దర్బార్ ద్వారా సాధించిన ముఖ్య విజయాలను గుర్తుచేసింది. తుని నియోజకవర్గంలోని బొద్దవరం గ్రామంలో రైతుల 45 ఏళ్ల కల అయిన వంతెన నిర్మాణం, సానా సతీష్ బాబు ఫౌండేషన్ ద్వారా రూ.7 లక్షలతో నిర్మాణం, కాకినాడలో ఆర్ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు, పాఠశాలలకు క్రీడా సామగ్రి అందించడం వంటి చర్యలు ప్రజా దర్బార్ ప్రభావాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ప్రస్తుతం 85% సమస్యల పరిష్కార లక్ష్యంతో ఈ కార్యక్రమం ముందుకు సాగుతుండగా, ప్రతి వారం ప్రజల నుంచి పెరుగుతున్న స్పందన ఈ కార్యక్రమం విజయాన్ని మరింత బలపరుస్తోంది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఎక్కడ ఉన్నా --- మీ సమస్యతో మా ప్రజా దర్బార్‌కు రండి... పరిష్కారం కోసం మేమున్నాం అని సానా సతీష్ బాబు పిలుపునిచ్చారు. ప్రతి సమస్యకు పరిష్కారం దొరికే వరకు ప్రజా దర్బార్ కొనసాగుతుంది అనే నమ్మకం తో ఈ కార్యక్రమం ప్రజలకు అండగా నిలుస్తోంది. ఈ కార్యక్రమంలో, మాజీ డిప్యూటీ మేయర్ అరిగెల శ్రీనివాస్ (బున్ని )కార్యాలయం ఇంచార్జి మేకా లక్ష్మణమూర్తి,నులుకుర్తి వెంకటేశ్వరరావు,ఆనంద్ న్యూటన్, గౌరీ శంకర్, గింజాల శ్రీనివాస్,బాబ్జి, దుర్గాప్రసాద్ అల్లుముల్లు విజయకుమార్, దశరథుడు, కొండబాబు, స్వామి, సతీష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులను సన్మానించిన ఝాన్సీ కలంకారి అధినేత పిచ్చుక కోటేశ్వరరావు



**పెడన,మే 1 (వార్తాప్రభ) :** శ్రామికుల శ్రమను గుర్తించి వారికి తగిన ప్రతిఫలం అందించడమే యజమానుల బాధ్యత అని దేవాంగ ప్రముఖులు ప్రముఖ పారిశ్రామికవేత్త పెడన ఝాన్సీ కలంకారి అధినేత పిచ్చుక కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మే డే సందర్భాన్ని పురస్కరించుకుని తమ పరిశ్రమలో పనిచేస్తున్న సుమారు వందమంది కార్మికులకు విందు భోజనం ఏర్పాటు చేసి అనంతరం కార్మికులను దుశాల్వాతో సన్మానించి వారికి పూలదండలు వేసి గౌరవ మర్యాదలు చేశారు. అనంతరం యర్ర టార్జాన్ రావు మాట్లాడుతూ ఝాన్సీ కలంకారి అంచలంచలాగా ఎదిగి నేడు గొప్ప స్థాయికి చేరుకోవడంలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని కార్మికుల దినోత్సవం సందర్భంగా వారి శ్రమను గుర్తించి సన్మానం చేయడం మాకు ఎంతో సంతోషకరమని అన్నారు పేర్కొన్నారు. పిచ్చుక కోటేశ్వరరావు హేమాక్షి పుణ్య దంపతుల దయార్ధ హృదయం వలన నేడు అనేకమంది కార్మికులు ఉపాధి పొందుతున్నారని వీరు కార్మికులకే కాకుండా పట్టణంలోని ప్రముఖ దేవాలయాలకు భారీ విరాళాలు ఇవ్వడం షెడ్లు నిర్మించడం కావలసిన వస్తువులు సమకూర్చడమే కాకుండా పురపాలక కార్యాలయానికి మంచినీటి వాటర్ ట్యాంకర్లు ట్రాక్టర్లు అందించి ఎంతోమంది దాహార్తిని కూడా తీరుస్తున్నారని పేర్కొన్నారు. ఝాన్సీ కలంకారి పరిశ్రమ కార్మికులు మాట్లాడుతూ పొలం పనులు, కూలి పనులు లేక ఆర్థిక సమస్యలతో బ్రతుకు జీవుడా అంటూ కాలం గడుస్తున్న పరిస్థితులలో ఝాన్సీ కలంకారి పరిశ్రమ ద్వారా మాలాంటి వందల మంది కార్మికులకు జీవనోపాధి చూపించడమే కాక మరల మాకు సన్మానం చేయడం చాలా సంతోషకరమని కార్మికులు తెలిపారు.

## లోకేష్ రాయల్ ఆధ్వర్యంలో పెన్షన్ పంపిణీ



**చంద్రగిరి,మే 1 (వార్తాప్రభ) :** చంద్రగిరి గ్రామపంచాయతీ రాయల్ వారి కోట, కోవమ్మ గుడి పరిసర ప్రాంతంలో శనివారం నిర్వహించిన పెన్షన్ పంపిణీ కార్యక్రమం సజావుగా మరియు విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని క్లస్టర్ ఇంచార్జ్ లోకేష్ రాయల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో భాగంగా అందించే ఈ పెన్షన్ పంపిణీ కార్యక్రమం స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. వృద్ధులు, విధవలు, వికలాంగులు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారులు ఈ కార్యక్రమానికి హాజరై తమ పెన్షన్‌ను స్వీకరించారు. క్లస్టర్ ఇంచార్జ్ లోకేష్ రాయల్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకువస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు మరియు ఆర్థికంగా బలహీన వర్గాల వారికి ఈ పెన్షన్లు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని చెప్పారు. ప్రతి నెలా సమయానికి పెన్షన్ అందించడం ద్వారా వారి రోజువారీ అవసరాలను తీర్చుకోవడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. అలాగే నియోజకవర్గంలో ఎమ్మెల్యే పులివర్తి నాని చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. రహదారుల అభివృద్ధి, తాగునీటి సదుపాయాలు, విద్య మరియు ఆరోగ్య రంగాలలో అనేక పనులు జరుగుతున్నాయని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల మెరుగుదలపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి పెట్టారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాల ద్వారా తమకు లభిస్తున్న సహాయంపై కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, "ప్రతి నెలా మా ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ అందించడం వల్ల మాకు ఎంతో సౌలభ్యం కలుగుతోంది" అని పేర్కొన్నారు. కొందరు వికలాంగులు కూడా ఈ కార్యక్రమం వల్ల తమకు ప్రయాణ కష్టాలు తగ్గాయని చెప్పారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ, ప్రజలకు నేరుగా లబ్ధి చేకూర్చే ఈ విధానాలు సమాజ అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. ఈ సందర్భంగా లోకేష్ రాయల్ సిబ్బందిని అభినందిస్తూ, వారి సేవా భావం వల్లే ఈ కార్యక్ర మం విజయవంతమైందని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను మరింత మెరుగ్గా నిర్వహించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుబ్రమణ్యం, రాజేంద్ర , సాయి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మలూరు దీపక్ నెక్స్ జెన్ కు ఉత్తమ యాజమాన్య పురస్కారం

- 2026 అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**హనుమాన్ జంక్షన్,మే 1 (వార్తాప్రభ) :** ఉద్యోగులు, కార్మికుల విద్య,వైద్యం మరియు సంక్షేమంతో పాటు పని అలసట తెలియకుండా ఆటపాటలు, వినూత్న కార్యక్రమాలతో నిరంతరం ఉత్సాహపరుస్తూ రైతుల అభివృద్ధికి మద్దతుగా వేలాది కుటుంబాల భవిష్యత్తుకు భరోసా ఇస్తున్న బొమ్మలూరు దీపక్ నెక్స్ జెన్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా ఉత్తమ యాజమాన్యం పురస్కారం దీపక్ నెక్స్ జెన్ డైరెక్టర్ అడుసుమిల్లి చైతన్య వాసు కు అందించారు. ఈ సందర్భంగా యాజమాన్యానికి దీపక్ నెక్స్ జెన్ ఫ్యామిలీ ఆనందం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## 3,500 టన్నుల ధాన్యం కొనుగోలు



**విస్సన్నపేట,మే 1 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో పిఎసిఎస్ మరియు డీసీఎంఎస్ ల ద్వారా 3500 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వ్యవసాయ శాఖ ఎడి శశికళ విలేకరులకు తెలియజేశారు. రెండు వారాలలో దాన్యం కొనుగోలు ప్రక్రియ తుది దశకు చేరుకుంటుందని ఆమె చెప్పారు. రైతులు మరియు సొసైటీ యాజమాన్యం ముందుకు వచ్చి అందుబాటులో ఉన్న ట్రాక్టర్లకు జిపిఎస్ ట్రాకర్ అమర్చుకొని అకాల వర్షం బారిన పడకుండా రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించుకోవాలని ఎంటియు పది పది రకం దాన్యం ఎక్కువ వస్తుందని వినియోగదారులు ఎక్కువగా ఆసక్తి చూపటం లేదు కాబట్టి రాబోయే దాల్వా నుండి ఎం టి యు 10 10 రకం విత్తనాలను వాడవద్దు అని విజ్ఞప్తి చేశారు.

## పెదపాడు మండల పదో తరగతిలో 573 మార్కులు సాధించిన రేవతి ను అభినందించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



**హనుమాన్ జంక్షన్,మే 1 (వార్తాప్రభ) :** అప్పనవీడు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థి బీరం రేవతి పదవ తరగతి ఫలితాలలో 573 మార్కులతో పెదపాడు మండల ప్రథమ స్థానం సాధించినందున దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ జ్ఞాపిక మరియు శాలువాతో సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను, గుణాత్మక విద్యను ప్రోత్సహిస్తున్న ప్రధానోపాధ్యాయులు తోట పుష్పవతి, మండల విద్యాశాఖ అధికారి సబ్బితి నరసింహమూర్తి లను చింతమనేని ప్రభాకర్ అభినందించారు. ప్రతిభ గల పేద విద్యార్థి బీరం రేవతి కి నచ్చిన కళాశాల లో చేరటానికి కావలిసిన సౌకర్యం కల్పిస్తానని విద్యార్థి తండ్రి కి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాటిచ్చారు. బాగా చదివి ఉన్నత స్థితి కి రావాలని రేవతికి సూచించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయ సిబ్బంది జ్యోతి, బాబీ, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు..



**గిద్దలూరు, మే 1 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ మే డే సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని క్లబ్ రోడ్డు లో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా కార్యదర్శి డాక్టర్ మొగ్రి. పిచ్చయ్య అధ్యక్షత వహించి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కు చెందిన పతాకావిష్కరణ చేశారు. అనంతరం మే డే కు సంబంధించిన ఉపన్యాసం చేశారు. కార్మికుడి చెమట చుక్కలోనే దేశ ప్రగతి దాగి ఉందని, శ్రమ జీవుల సేవలే సమాజానికి నిజమైన బలమని తెలిపారు. చెమట చుక్కలతో ప్రపంచాన్ని నిర్మించే కార్మికుడికి మే డే శుభాకాంక్షలు తెలిపారు. మురళీధర్ రెడ్డి మే డే నినాదాలను తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా కార్యదర్శి మాధవి దేవి, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ వేమయ్య, సిపిఎస్ జిల్లా కన్వీనర్ ఆవుల రాజు, గిద్దలూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామచంద్రారెడ్డి, బాల వెంకటేశ్వర్లు, రాచర్ల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రఘురాం, రంగారెడ్డి, కొమరోలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, మాజీ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు జయచంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు ఖాదర్, ట్రెజరర్ హరి ప్రసాద్, సభ్యులు పోలయ్య, మస్తాన్,హకీమ్,నాగూర్,చిన్న బాబు,రాఘవేంద్ర, తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

## "ప్లేస్మెంట్స్"లో ఆర్జీయుకేటి విద్యార్థుల ప్రతిభ



**నూజివీడు,మే 1 (వార్తాప్రభ) :** ఆర్జీయూకేటీ నూజివీడులో 2025--26 విద్యాసంవత్సరానికి సంబంధించి ప్లేస్‌మెంట్లలో విశేష పురోగతి సాధించినట్లు ఆర్జీయూకేటీ నూజివీడు యూనివర్సిటీ అధికారులు తెలిపారు. ఈ విద్యాసంవత్సరంలో క్యాంపస్ ప్లేస్‌మెంట్లలో 80 శాతం మంది విద్యార్థులు ఉద్యోగాలను పొందారు. మొత్తం 661 మంది విద్యార్థుల్లో 540 మంది ప్రతిష్టాత్మక సంస్థల్లో నియామకాలు పొందడం గమనార్హం. ఈ సంవత్సరం విద్యార్థులకు లభించిన గరిష్ట వేతనం రూ.27 లక్షలు (సంవత్సరానికి) కాగా, సగటు వేతనం రూ.6 లక్షలు (సంవత్సరానికి)గా నమోదైంది. కెమికల్, సివిల్, కంప్యూటర్ సైన్స్, మెటలర్జికల్ ఉ మెటీరియల్స్ ఇంజినీరింగ్ (ఎంఎంఈ), మెకానికల్ విభాగాల విద్యార్థులకు వంద శాతం ప్లేస్‌మెంట్లు లభించాయి. పలు ప్రముఖ సంస్థలు క్యాంపస్ ఇంటర్వ్యూల ద్వారా చేపట్టిన ఈ నియామకాలలో విద్యార్థులు విశేష ప్రతిభ కనబర్చి ఉద్యోగాలను సాధించడం గర్వకారణం. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య సంద్ర అమరేంద్ర కుమార్, డైరెక్టర్ ఆచార్య గోపాలరాజు, పరిపాలనాధికారి డా. లక్ష్మణ రావు, డీన్ అకడమిక్స్ డా. చిరంజీవి, డా. చింతయ్య నాయుడు రుద్రం (ప్లేస్‌మెంట్ ఆఫీసర్), మరియు ఈఐటీపీ సీపీ మురళి, ఈఐటీపి డీన్ శ్యామ్, వివిధ విభాగాల శాఖాధిపతులు, అధ్యాపకులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. విద్యార్థుల కృషి, ఫ్యాకల్టీ మార్గదర్శకత్వం, ప్రాక్టికల్ నైపుణ్యాల పెంపు వల్ల ఈ విజయాలు సాధ్యమయ్యాయని వారు తెలిపారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

## స్టేట్ సెకండ్ ర్యాంక్ సెయింట్ జాన్స్ విద్యార్థినికి కృష్ణాజిల్లా డిఇఓ అభినందనలు..



**కృత్తివెన్ను,మే 1 (వార్తాప్రభ) :** నిన్న విడుదలైన పదవ తరగతి ఫలితాలలో స్టేట్ సెకండ్ ర్యాంకు సాధించిన సెయింట్ జాన్స్ హై స్కూల్ విద్యార్థిని మాట్లం గ్రామానికి చెందిన అర్ధాని లలిత కుమారిని (598/600). కృష్ణాజిల్లా డి.ఇ.ఓ. యు. సుబ్బారావు తమ కార్యాలయంలో శాలువాతో పుష్పగుచ్ఛంతో సన్మానించి అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా డి.ఇ.ఓ. యు.వి. సుబ్బారావు మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రాంతం నుండి ముఖ్యంగా వ్యవసాయ కుటుంబం నుండి ఇంతటి గొప్ప విజయం సాధించినందుకు విద్యార్థిని లలిత కుమారి తో పాటు వారి తల్లిదండ్రులను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరాలని ఆశీర్వాద అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెయింట్ జాన్స్ స్కూల్ డైరెక్టర్ సాబు జాన్ హెడ్ మిస్టరీస్ ఝాన్సీ సాబు మరియు విద్యార్థిని తండ్రి పాండురంగారావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

## మతిస్థిమితం లేని వ్యక్తి మాయం



**పెడన,మే 1 (వార్తాప్రభ) :** మతిస్థిమితం లేని అవివాహిత వ్యక్తి మాయమై రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ ఆచూకీ లభించలేదు. పెడన మండలం ఉరివి గ్రామం నుంచి పట్టపు శ్రీనివాస్ మార్చి నెల 6వ తేదీ నుంచి కనిపించడం లేదు. ఆరోజు కైకలూరు వెళ్లినట్లుగా కుటుంబ సభ్యులు తెలుపుతున్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు అతని ఆచూకీ లభించలేదు. ఇతని వయస్సు 40 సంవత్సరాలు. ఈ విష యమై పడన పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేశారు. ఇతన్ని స్వగ్రా మం కైకలూరు అయినప్పటికీ వురివి గ్రామంలోని బంధువుల ఇంట్లో ఉంటున్నాడు. ఇతని ఆచూకీ తెలిసినవారు 7702369673 ఫోన్ నెంబర్ కు సమాచారం అందించాలని కుటుంబ సభ్యులు కోరారు.

## జీజీహెచ్ ను సందర్శించిన బాలల హక్కుల కమిషన్ సభ్యులు



**కాకినాడ,మే 1 (వార్తాప్రభ) :** స్థానిక ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారిని రాష్ట్ర బాలల హక్కుల కమీషన్ సభ్యులు డాక్టర్ నాగ మానస,మందాల గంగా సూర్యనారాయణ పరామర్శించారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా శిశు గృహంలో సంరక్షణ పొందుతున్న నాలుగు నెలల చైత్ర అనే పాప అనారోగ్యం కారణంగా అమలాపురం ప్రభుత్వహాస్పిటల్ లో చూపించగా,మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు చిన్నారి ఆరోగ్య స్థితిపై వైద్యులను వివరణ కోరగా,నెలలు నిండకుండా పుట్టడం వల్ల,గుండెలో రంధ్రం ఉందని, లంగ్ ఇన్ఫెక్షన్ కారణంగా ఆయాసం వస్తుందని,చికిత్స అందిస్తున్నామని, ఆవిరి పెట్టడం జరుగుతుందని తెలిపారు.చైత్ర ఆరోగ్యం మెరుగయ్యేవరకు జీజీహెచ్ లో ఉంచాలనీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ అర్బన్ సిడిపిఓ జ్యోతి , అంబేద్కర్ కోనసీమ జిల్లా డిసిపిఓ, కాకినాడ జిల్లా ప్రొటెక్షన్ అధికారులు,జె. విజయ,ఎం.సుధాకర్ పాల్గొన్నారు.

## చైతన్య విద్యార్థులు విజయ్ కేతనం



**తిరువూరు,మే 1 (వార్తాప్రభ) :** తిరువూరు శ్రీ చైతన్య విద్యార్థుల విజయకేతనం పదో తరగతి ఫలితాల్లో 590 మార్కులు సాధించిన తిరువూరు మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ దంపతుల కుమార్తె ఎడ్వినా డివిజన్ స్థాయిలో మూడో ర్యాంక్ సాధించింది మున్సిపల్ అధికారులు సిబ్బంది అభినందన తెలిపారు

## ఏకాగ్రతతో ఏ లక్ష్యానైనా సాధించవచ్చు: కలెక్టరు ఆర్ మ.మహేష్



**అమలాపురం,మే 1 (వార్తాప్రభ) :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యార్థినీ, విద్యార్థులు క్రమశిక్షణ, ఏకాగ్రతతో ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని ఈ పదవ తరగతి పరీక్ష ఫలితాల ద్వారా నిరూపించి జిల్లాను రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిపారని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అన్నారు శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అత్య ధిక మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 5 విద్యార్థులను జిల్లా కలెక్టర్ మహేష్,జిల్లా ఎస్పీ రాహుల్ మీనాలు అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ10వ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ గర్వకారణమన్నారు.కోనసీమ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి, అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను వారు ప్రత్యేకంగా అభినందించారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు టాపర్లుగా నిలవడం గర్వించదగ్గ పరిణామమన్నారు. విద్యార్థుల కష్టానికి తోడు ఉపాధ్యాయుల బోధన,తల్లిదండ్రుల ప్రోత్సాహం మరువలేనిదన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో జిల్లాలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా మరిన్ని ప్రణాళికలు రూపొందిం చాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థుల భవిష్యత్తు ప్రతిభల్లో మరింత ఉన్నత లక్ష్యాలు సాధించాలని అభిలాషించారు.జిల్లా ఎస్పీ రాహుల్ మీనా విద్యార్థులకు శుభాకాం క్షలు తెలుపుతూ విద్యార్థులంతా ఇదే స్ఫూర్తి తో ఉన్నత శిఖరాలను అధిరోహించి, సమాజ సేవలో భాగస్వాములు కావాలన్నారు. ఉన్నత చదువుల్లోనూ విద్యార్థులు రాణించాలని ఆకాంక్షించారు.జిల్లాలో 590 మార్కులు పైబడిన ప్రభుత్వ పాఠ శాలల విద్యార్థులు 12 మంది వరకు ఉన్నారన్నారు. మొత్తం 241 ప్రభుత్వ పాఠశాలలకు 94 పాఠశాలలు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత 145 పాఠశాలలు 61.99% ఉత్తీర్ణత రెండు పాఠశాలలు 60 శాతం లోపు ఉత్తీర్ణత సాధించాయని డీఈవో పి. నాగేశ్వరరావు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్రవ్యాప్తంగా బాలిక లలో 596 మార్కులతో ఎస్ ఆర్ ఎల్ నిహారిక ప్రథమ స్థానం సాధించారన్నారు ఎన్. కృతిక 595 మార్కులు జిహెచ్ .సత్య దుర్గ 595 మార్కులు సిహెచ్.జ్యోతి శ్రీ 593 మార్కులు కె.అభి శ్రీ 593 మార్కులు సాధించారు.పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకో వాలని డీఈవో సూచిం చారు. ఈ అభినందన కార్యక్రమంలో ఉప విద్యాశాఖ అధికారి జి. సూర్య ప్రకాశం, ఆయా పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు పాల్గొన్నారు.

## "పిఠాపురం బార్ అసోసియేషన్" నూతన కార్యవర్గ ఎన్నిక



**పిఠాపురం,మే 1 (వార్తాప్రభ) :** పిఠాపురం బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక శుక్రవారం జరిగింది.ఎన్నికల అధికారిగా బత్తిన లక్ష్మణ దొర వ్యవహరించారు. నూతన కార్యవర్గ అధ్యక్షుడిగా పడాల రవి, ఉపాధ్యక్షుడిగా ఎస్.ఎం. అలీ, ప్రధాన కార్యదర్శిగా కొంగు నూకరాజు,సంయుక్త కార్యదర్శిగా వై.వి.ఎన్. మూర్తి ఎన్నికయ్యారు.ట్రెజరర్ గా కే.ఆర్. రాజేశ్వరి, క్రీడా కార్యదర్శిగా ఎన్. శివ శంకర్, గ్రంథాలయ కార్యదర్శిగా సి.హెచ్. మనో, మహిళా ప్రతినిధిగా ఎం. సత్యవతి ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా సరిదే నాగేశ్వరరావు (సీనియర్), జి. రేగన్ రాజు (జూనియర్), రావుల రమేష్ (జూనియర్) ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

# శ్రీ తిరుపతమ్మ అమ్మ వారికి 675 గ్రాముల వెండి త్రిశులం బహుకరణ



**పెనుగంచిప్రోలు,మే 1 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మడి అమ్మవారి కీ తెలంగాణ రాష్ట్రం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఘట్కేసర్ మండలం అవుషాపూర్ వాస్తవ్యులు సంకూరి హనుమంతరావు లలిత దంపతులు కుటుంబ సమేతంగా తిరుపతమ్మ అమ్మవారిని శుక్రవారం దర్శించుకుని సుమారు 675 గ్రాముల వెండి త్రిశూలం ఆలయ ఏఈవో జంగం శ్రీనివాసులకు అందజేశారు, వారికి ఆలయ అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేశారు..

# "మేడే "స్ఫూర్తితో లేబర్ కోడ్స్ రద్దుకోసం పోరాడుదాం

- కార్మికచట్టాలను కాపాడుకుందాం
- సీపీఐ సీనియర్ నాయకులు వలం కొండ బ్రాహ్మం.....
- రైతు సంఘం అధ్యక్షులు పొన్నం నరసింహారావు....



**పెనుగంచిప్రోలు,మే 1 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలంలో ఘనంగా జరిగిన మేడే జెండా పండుగ.మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు లో సీపీఐ, సిపీ యం పార్టీ ల ఆధ్వర్యంలో మేడే పండుగ ను కార్మికులు క ర్ష కులుఘనంగా జరిపారు,కర్ల లింగయ్య కలభవన్ (సీపీఐ కార్యాలయం ) పై మండల సీపీఐ కార్యదర్శి కనక పుడి బాబురావు, సీపీఐ కార్యాలయం ముందు చాగంటి రామకృష్ణ, కామ్రేడ్ బోళ్ల గోపయ్య స్మారక స్తూపం పై కటారపు,కన్నయ్య అరుణ పాతకాలను ఎగు ర వేశారు, ఈ కార్యమానికి ముఖ్య అధితులుగా సీపీఐ సీనియర్ నాయకులు వలం కొండ బ్రాహ్మం, నియోజకవర్గం రైతు సఘం అధ్యక్షులు పొన్నం నరసింహారావు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ కార్మికవర్గ చరిత్రను 1886 అమెరికాలోని చికాగో కార్మిక తిరుగుబాటు మలుపు తిప్పింది. చికాగో వీరులు స్పైస్, పార్సన్స్, ఏంజెల్, ఫిషర్, లింగ్లను ఉరితీసి ఉద్యమాన్ని అణిచివేయాలనే పెట్టుబడిదారుల కుట్ర వీగిపోయింది. ఈ ఉద్యమ స్ఫూర్తి ప్రపంచమంతా వ్యాపించిన ఫలితంగా కార్మిక పోరాటానికి తలొగ్గిన పెట్టుబడిదారులు రోజుకు 8 గంటల పనిపై చట్టాలు చేయాల్సి వచ్చింది. కానీ నేడు మన దేశంలో కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వాలు లేబర్ కోడ్స్ అమలు చేయాలని నిర్ణయించి 8 గంటల పని దినాన్ని 10 నుండి 12 గంటలకు పెంచారు. కొద్ది మంది కార్పొరేట్ల ప్రయోజనాలే పరమావధిగా పనిచేస్తున్న ఈ పాలకవర్గాలు 29 కార్మిక చట్టాలను ఏకపక్షంగా రద్దుచేసి 4 లేబర్ కోడ్స్ తెచ్చాయి. బ్రిటీష్ కాలం నుంచి పోరాడి సాధించుకున్న చట్టాలు, హక్కులను హరించి కార్మికులను కార్పొరేట్లు, యాజమాన్యాలు, కాంట్రాక్టర్ల దయాదా క్షిణ్యాలకు వదిలేసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ లేబర్కోడ్లను తయారుచేసి అమలు కోసం నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ కోడ్స్ అమల్లోకొస్తే సంఘం పెట్టనివ్వరు. కార్మికులు సమ్మె చేస్తే జీతాలు ఉండవని, ఎస్మా ప్రయోగించి నాయకులను జైళ్ళలోకి నెడతారు. అందుకే 8 గంటలు పని నిలబెట్టుకోవడం, లేబర్ కోడ్స్ అమలు కాకుండా మేడే స్ఫూర్తితో కార్మికవవర్గం ఎదుర్కోవాలని తెలియజేశారు, ఈ సందర్భంగా సీపీఐ సిపిఎం పార్టీ ల వారు మేడే పండుగ జరుపుకుంటూ ఎర్ర జండా లు ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలోసీపీఐ నాయకులు గడ్డం శ్రీనివాసరరావు,జిల్లేపల్లి జిన్నా,జక్కులూరి వెంకటేశ్వర్లు, వేల్పుల కాంతయ్య, ఇంటూరి ప్రవీణ్, వలం కొండ బాస్కరరావు,యాటగిరి వెంకటేశ్వర్లు,సిఐటియు మండల అధ్యక్షుడు దార నాగేశ్వరరావు, తురక కొండలు, పిడిమర్తి బాబు దన్నమ్మ .తదితరులు పాల్గొన్నారు...

# జాస్తి వెంకట్‌ను కలిసిన ఎమ్మెల్యే రాము..



**గుడ్లవల్లేరు,మే 1 (వార్తాప్రభ) :** సీఎం చంద్రబాబు మండల కేంద్రంలో నిర్మించిన ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి శుక్రవారం ప్రారంభోత్సవంలో భాగంగా స్థానికుడైన ప్రముఖ సువెల్ ఫార్మా సంస్థ అధినేత జాస్తి వెంకట్‌ను గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మర్యాద పూర్వకంగా కలిసి ఏర్పాట్ల గూర్చి చర్చించారు. శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీ చైర్మన్ డాక్టర్ నాగేశ్వరరావు వల్లూరుపల్లి, కన్వీనర్ – కరస్పాండెంట్ వల్లూరుపల్లి సత్యనారాయణరావు(బాబ్జి) తదితరులు ఉన్నారు.

# డీపీఓ ధనలక్ష్మికు అభినందన..



**గుడ్లవల్లేరు,మే 1 (వార్తాప్రభ) :** జిల్లా పంచాయితీరాజ్ అధికారి ధనలక్ష్మి నూతనంగా విధులు చేపట్టారు. శుక్రవారం ఆమె గుడ్లవల్లేరుకు విచ్చేశారు. ఆమెను ఎంపీడీఓ ఇమ్రాన్ పుష్పగుచ్ఛంతో అభినందించారు. అభినందించిన వారిలో ఎంపీడీఓతో పాటు గ్రామ కార్యదర్శులు ఏజేఎల్ నరసింహారావు, బలగం వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో.. పారిశుధ్య సిబ్బందికి చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గాంధీ

**చందానగర్,మే 1 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) పురస్కరించుకుని చందానగర్ డివిజన్ పరిధిలో మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పారిశుధ్య సిబ్బందికి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ,మాజీ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ పాల్గొని చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ,అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పనిదినం కోసం ప్రారంభమైన కార్మికుల పోరాటం నేడు ప్రపంచవ్యాప్తంగా మేడేగా జరుపుకుంటున్నామని తెలిపారు. శ్రామిక శక్తి దేశ అభివృద్ధికి పునాది అని,కార్మికుల భాగస్వామ్యం లేకుండా అభివృద్ధి సాధ్యం కాదన్నారు.కార్మికులు తమ శ్రమతో సమాజానికి వెలుగులు నింపుతున్నారని,వారి కృషిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కార్మికులు, కర్షకులు,సంఘటిత, అసంఘటిత రంగాల ఉద్యోగులందరికీ మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. పారిశుధ్య సిబ్బంది సేవలను ప్రత్యేకంగా కొనియాడిన ఆయన, కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా వారు తమ విధులు నిర్వర్తిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచారని అన్నారు. వారి ఆరోగ్యం,భద్రత కూడా సమాజ బాధ్యతేనని,పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మికుల కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పారిశుధ్య సిబ్బందికి చీరలు పంపిణీ చేయడం అభినందనీయమని గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, మిరియాల రాఘవ రావు, రఘునందన్ రెడ్డి,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,మిరియాల ప్రీతం,రాజన్,శ్రీహరి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.




# మీ భరోసా మా బాధ్యత పండుగల మూడవ వార్డులో పెన్షన్ల పంపిణీ

- ఇంటింటికి పెన్షన్.. ప్రజల హృదయాలను ఆకట్టుకున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,మే 1 (వార్తాప్రభ) :** ఎన్.టి.ఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో జరిగిన ఎన్.టి.ఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో అధికారులు, కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. పెన్షన్ దారులను ఆప్యాయంగా పలకరించారు. కేవలం పంపిణీ చేయడంతో ఆగకుండా, ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి వారి చేతుల్లోకి నేరుగా పెన్షన్ అందించారు. "పెన్షన్ ఎలా ఉపయోగపడుతోంది?"అని సౌమ్య స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ దారులతో స్నేహపూర్వకంగా మాట్లాడుతూ, "మీ పెన్షన్ డబ్బు ఎలా వినియోగపడుతోంది? ఏవైనా సమస్యలు ఉన్నాయా?" అని స్వయంగా అడిగి వారి మాటల్లోనే అనుభవాలు తెలుసుకున్నారు. పెన్షన్ దారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం చేస్తున్న సేవలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఈ సందర్భంగా సౌమ్య ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ "ప్రజల బాధ్యత మా భరోసా. పెన్షన్ లాంటి సామాజిక భద్రతా కార్యక్రమాలు సకాలంలో, సమర్థవంతంగా అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం. ప్రజల సమస్యలు తెలుసుకొని, వాటిని పరిష్కరించడానికి ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటామని" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఇమామ్ జానీ, వార్డు అధ్యక్షులు షేక్ హనీఫ్, మాజీ వార్డు సభ్యులు గుంజి శ్రీనివాసరావు, బూత్ కన్వీనర్లు షేక్ రహీం,చింతల నరసింహారావు, రాష్ట్ర కార్పొరేషన్ల డైరెక్టర్లు, స్థానిక అధికారులు, కూటమి నాయకులు, వార్డు సభ్యులు, క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

# కృత్తివెన్ను మండలంలో రెప రెప లాడిన ఎర్రజెండా

**కృత్తివెన్ను,మే 1 (వార్తాప్రభ) :** మండలంలో. మే డే కార్మికుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం కృత్తివెన్ను మండలంలో కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొమ్మలపాటి రవి ఆధ్వర్యంలో కృత్తివెన్ను మండలం అధ్యక్షులు బొమ్మిశెట్టి శ్రీను అధ్యక్షతన సీతనపల్లి, ఒంటిల్లు, కృత్తివెన్ను, లక్ష్మీపురం, మాట్లం గ్రామాలలో ఎర్రజెండా ఎగురవేశారు .ఎండ సైతం లెక్కచేయకుండా ప్రపంచ కార్మికుల దినోత్సవం వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కొమ్మలపాటి రవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించిందని కార్మికులకు వ్యతిరేక చట్టాలు తెస్తుందని. 8 గంటల పని విధానం. 12 గంటలు చేస్తుందని. కార్మికులు ఐక్యంగా ఉండి పాత చట్టాల్ని యధాతథంగా కొనసాగించాలని మన పూర్వీకులు ఎన్నో ఏళ్ల పోరాటం చేసి ప్రాణాలు అర్పించి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని మార్చి ప్రభుత్వం తెచ్చిన 12 గంటల పని వ్యతిరేకిస్తూ పాత పద్ధతినే కొనసాగించాలని లేకుంటే కార్మికులంతా ఐక్యమై రాబోవు కాలంలో పోరాటం ఉధృతం చేస్తామని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. సాదే రాజు మాట్లాడుతూ ఒక కార్మికుడు 24 గంటలు పనిచేయగలడా! కార్మికుడు ఎన్ని గంటలు పని చేయాలి ! వారానికి ఒక సెలవు దినం కావాలి! ఒక కార్మికుడికి కూడు గుడ్డ ఇల్లు సౌకర్యం కావాలి! ఒక కార్మికుడు యాక్సిడెంట్ అయితే హాస్పటల్ సౌకర్యం కావాలి. ఒక కార్మికుడు అందరికంటే దర్జాగా బతకాలి. సమస్త కార్మిక చట్టాలను తీసుకువచ్చిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని ఈ సందర్భంగా గుర్తుకు తెచ్చుకోవాలి అంటూ .1886 చికాగోలో మొదలైన కార్మికుల ఉద్యమం నేడు మనం చేస్తున్న ఎనిమిది గంటల పని దినం అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో వీరుతోపాటు శరణం శ్రీను, గుగ్గిళ్ళ జయరాజు, బొమ్మిశెట్టి వెంకన్న, వీర్లవెంకయ్య కనకేంద్రం.గన్ని. తోట ఆంజి, అంకాని శ్రీనివాసరావు, పులగం శ్రీనివాసరావు, సీతాల నాగబాబు, కొప్పర్తి రాంబాబు, తోట ఏడుకొండలు, తోట తాతాజీ. నాగరాజు.వాలంక రాజు.వివిధ రంగాల భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.



# తంగిరాలకు నివాళులు అర్పించిన తనయ ఎమ్మెల్యే సౌమ్య

- మాజీ ఎమ్మెల్యే తంగిరాల ప్రభాకర్ రావు 76వ జయంతి సందర్భంగా నందిగామలో నివాళి కార్యక్రమం
- సేవా వారసత్వాన్ని స్మరించిన కూటమి నేతలు..

**నందిగామ,మే 1 (వార్తాప్రభ) :** స్థానిక కాకాని నగర్‌లో దివంగత శాసనసభ్యులు కీర్తిశేషులు తంగిరాల ప్రభాకర రావు 76వ జయంతి సందర్భంగా శుక్రవారం ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తమ కార్యాలయంలో కూటమి నేతలతో కలిసి పాల్గొని, తన తండ్రి తంగిరాల ప్రభాకర రావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, తన తండ్రి ప్రజాసేవకు జీవితాంతం అంకితమై పనిచేసిన మహానేత అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, నిబద్ధత, ప్రజల పట్ల ఉన్న మమకారం తనకు స్ఫూర్తినిస్తాయని చెప్పారు. ప్రజల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని తంగిరాల సౌమ్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ల చైర్మన్, వైస్ చైర్మన్లు,వివిధ రాష్ట్ర కార్పొరేషన్ల డైరెక్టర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు, నీటి సంఘం అధ్యక్షులు, గ్రామ/వార్డు నాయకులు, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొని ప్రభాకర రావు గారి సేవలను స్మరించుకున్నారు. ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని సంకల్పం వ్యక్తం చేశారు.



# లక్ష తమలపాకులతో అభయాంజనేయునికి వైభవంగా జరిగిన అర్చన






**హనుమాన్ జంక్షన్, మే 1 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ లో ప్రసిద్ధ శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయం లో విజయవాడ కు చెందిన ఎం ఆర్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ ఎం డి బొద్దూరి అప్పారావు, కనకదుర్గ దంపతుల ఆధ్వర్యంలో శుక్రవారం పెద్ద ఎత్తున లక్ష లేత తమలపాకులతో పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు, దేవాలయ ప్రధాన అర్చకులు మారేపల్లి సీతారామానుజాచార్యులు మరియు పర్యవేక్షణ ఆచార్యులు మారేపల్లి శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో మొత్తం 16 మంది వేద పండితులు ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గత 15 సంవత్సరాల చరిత్రలో అభయాంజనేయ స్వామి వారికి లక్ష గులాబీ పూల అర్చన తరువాత స్వామి వారికి ప్రీతి పాత్రమైన లక్ష లేత తమలపాకులతో పూజలు చేయటం రెండోసారి ఇది విజయవాడ కు చెందిన ఎం ఆర్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ వారికే దక్కింది. ఏం డి అప్పారావు, కనకదుర్గ దంపతులు శు క్రవారం ఉదయం ముందుగా ప్రధాన స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు, అనంతరం ఆలయం వెనుక భాగంలో ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, నిర్వహించారు.శాంతి హోమం నిర్వహించారు.

# ప్రొఫెసర్ గా ఫణి కిరణ్ కు పదోన్నతి

- రంగరాయలో బాధ్యతలు స్వీకరణ
- అభినందించిన ఆర్ఎంసి ప్రిన్సిపాల్, జిజిహెచ్ సూపరింటెండెంట్, ప్రొఫెసర్లు



**కాకినాడ,మే 1 (వార్తాప్రభ) :** కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో ఫోరెన్సిక్ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ ఫణి కిరణ్ కు ప్రొఫెసర్ గా పదోన్నతి లభించింది. ఈ మేరకు వైద్య ఆరోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి సౌరబ్ గౌర్ నుంచి ఈ నెల 29న ఉత్తర్వులు అందాయి. ఈ నేపథ్యంలో రంగరాయ ఫోరెన్సిక్ విభాగంలో ప్రొఫెసర్ గా డాక్టర్ ఫణి కిరణ్ బాధ్యతలు స్వీకరించారు. ప్రొఫెసర్ గా పదోన్నతి పొందడంపై డాక్టర్ ఫణి కిరణ్ ను ఆర్ఎం సి ప్రిన్సిపాల్ ఏ.విశివర్ధన్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారి, పలువురు ప్రొఫెసర్లు, రంగారాయ వైద్య సిబ్బంది అభినందించారు.

# ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందచేసిన.... కాకుమాను



**కంకిపాడు,మే 1 (వార్తాప్రభ) :** ఇటీవల విడుదల చేసిన పదవ తరగతి పరీక్షలలో అత్యధికంగా మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలికలకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాకుమాను రమేష్ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కంకిపాడు మండలం, కోలవెన్ను గ్రామానికి చెందిన పోలిశెట్టి హిందూ, జిల్లా పరిషత్ పాఠశాల ఫస్ట్ మరియు కంకిపాడు మండలంలో మొదటి స్థానం సాధించింది. కంకిపాడు గ్రామానికి చెందిన ఘంటసాల దర్శిని మహాలక్ష్మి నారాయణ పాఠశాలలో క్లాస్ ఫస్ట్ సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. వీరిని కాకుమాను రమేష్, కంకిపాడు మండల ఉపాధ్యక్షుడు చలువాది రాజా, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిట్టూరి నాగేశ్వరరావు, కోలవెన్ను గ్రామ పార్టీ అధ్యక్షుడు బొబ్బ శ్రీనివాసరావు శాలువాతో సన్మానించి ప్రోత్సాహక నగదు బహుమతిని అందజేశారు. కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించి కన్న తల్లిదండ్రులు గర్వించేలా సమాజానికి సేవ చేయాలని సూచించారు.

# జగన్నాదపురంలో పెన్షన్లు అందజేసిన టిడిపి అధికార ప్రతినిధి తుమ్మలపల్లి



**కంకిపాడు,మే 1 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడు, గ్రామాలలో మొదటి తేదీన వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకి ఇచ్చే పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఆయా గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని ఇంటింటికి తిరిగి సిబ్బందితో కలిసి అందజేశారు. జగన్నాథపురం గ్రామంలో కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి తుమ్మలపల్లి హరికృష్ణ ప్రతి ఒక్కరి ఆప్యాయంగా పలకరించి, సమస్యలు అడిగి తెలుసుకుని పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి హరికృష్ణ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెంచిన పెన్షన్ తో ప్రతి నెల క్రమం తప్పకుండా అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండువగా శ్రీ వేంకటేశ్వరుని సన్నిధిలో పౌర్ణమి పూజలు...



**గుడ్లవల్లేరు,మే 1 (వార్తాప్రభ) :** మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో పౌర్ణమిని పురస్కరించుకుని శుక్రవారం ప్రత్యేక పూజలను కనుల పండువగా నిర్వహించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో స్వామివారికి ఈ పూజలను నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు పేర్కొన్నారు. అనంతరం స్వామివార్లకు భక్తులు పల్లకీ సేవను నిర్వహించారు. స్వామివార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188